Regd No. H. NL. 18   విడి ప్రతి 75 పైసలు   16-4-1982 శుక్రవారం

పొగమంచిలాంటి వస్త్రాలకు
సాటిలేని వస్త్రాలయం
VIMAL
అథరైజ్డు షో రూమ్
విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1
ఫోన్: 5420

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 53   సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి   సంచిక 15

రామా స్టీల్ ట్రేడర్స్
[హోల్ సేల్ ఐరన్ వ్యాపారులు]
సిన్హా హోటల్ వద్ద - నెల్లూరు-3
ఫోన్: 5717, 5108, ఇం: 4214
మావద్ద కార్ స్టీల్ రాడ్లు, యాంగిల్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఐరను సామానులు హోల్ సేల్ గా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

అంజయ్య పిసిసి అధ్యక్షత అడిగాడా?

రాష్ట్ర రాజకీయాలు పరిణామదశలో పడినట్లు కనిపిస్తున్నవి. కాంగ్రెసుపార్టీకి ఆంధ్రప్రదేశ్ ఆదినుంచీ పెట్టనికోటగా వుంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినపుడు కమ్యూనిస్టులనుండి కాంగ్రెసు గట్టి సవాలును ఎదుర్కొన్నది. ఆతర్వాత దేశంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురయినప్పటికీ, ఆంధ్రదేశంలో మాత్రం వర్లేదుపై ఐంది లాగా సాగిపోతూనేవున్నది.

1978 లో కాంగ్రెసు (ఐ) అధికారం లోకి వచ్చినతర్వాత, ప్రతిపక్షాల



కంటె ఘనుడు అచంట మల్లన్న" అన్న

ఠడానికి కారణమయిందంటే అతిశయోక్తి కాదు. ఇటువంటి పరిస్థితులలే సినీనటుడు ఎన్. టి. రామారావు రాజకీయ రంగ ప్రవేశం చేయడానికి, ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేయడానికి దారి తీశాయి. విచిత్రం ఏమిటంటే, రామారావు ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేయడానికి. దాదాపు నాలుగువారాలముందుకొత్తముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథి. అటువంటి వ్యక్తి ఆకస్మికంగా కాంగ్రెసు (ఐ) వ్యతిరేకి అయ్యాడంటే,

పెట్టడం జరిగింది. రామారావుకల్లుడైన మంత్రి శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుకు రామారావు ఏమి ఆలోచి ఆకస్మిక నిర్ణయంతీసుకున్నాడో అది వెం

★ హైదరాబాదు లేఖ ★

కూడా రామారావు నిర్ణయం ముందుగా తెలియదు. వేరలేదు. అసెంబ్లీసమావేశాలు ఐ గి. గ.

—తరువాత 7 వ పేజీలో

ఆదిలోనే ఎన్. టి. ఆర్. విఫలత

కాసుపై నిర్వీర్యమైపోయినతర్వాత కాంగ్రెసు(ఐ)పార్టీమునుపు గట్యంతరంలేని పరిస్థితులునెలకొన్నాయి. అయితే ఈపరిస్థితి కాంగ్రెసు(ఐ)ని ఎవరకుబలహీనపరిచిందే తప్ప పటిష్ఠం చేయలేదని ఉప ఎన్నికల ఫలితాలు రుజువుచేస్తున్నాయి. 175 మందితో ప్రారంభమైన కాంగ్రెస్ (ఐ) పార్టీ అన్నిపార్టీలవారిని కలుపుకొని మహా గోదావరి ప్రవాహంవలె 260కి పెరిగిపోయింది. అయితే యింతటి ఆకస్మిక బలుపు చివరకు పీలికలలో దారి



సామెతను నిజంచేశారు.

ప్రతిపక్షాలను కబళించి, చివరకు తానే

ప్రాంతీయ పార్టీ ఏర్పాటు అయిందంటే అది రాష్ట్ర కాంగ్రెసు (ఐ) పెద్దరికాల తనం అనుకోవాలో, ఎన్. టి. రామారావు పూగినలాట మన స్తత్వం గురించి చెప్పుకోవాలో తెలియదు.

ఇక, రామారావు ప్రాంతీయపార్టీ ఏర్పాటుచేయడంలో కాంగ్రెస్ నాయకుల పాత్రగురించికూడా ఇక్కడ ముచ్చటించాలి. రామారావు తొలి ఆలోచన ప్రకారం ఆయన మేలో కొత్తపార్టీనిర్ణయం ప్రకటించవలసివుంది. అయితే వెంకట్రామ్

వెంగళరావులో తగ్గిన తీవ్రత

తీసింది. పార్టీలోఎన్నోరకాలుగా ముఠాలు ఏర్పడ్డాయి. ప్రతిపక్షాలభయం లేకపోవడంతో అంతరంగిక కీచులాటలు పెరిగిపోయాయి. అధిష్టానవర్గంకూడ రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) వ్యవహారాలలో కొన్నిసార్లు నిర్లక్ష్యంగా, మరికొన్నిసార్లు ప్రయోగాత్మంగా మార్పులు చేపట్టింది. ఫలితంగా గత నాలుగేళ్ళలో మూడు ప్రభుత్వాలు మారాయి. ఈమార్పులు పార్టీని మరింత బలహీన పరచడానికే దోహదం చేశాయి కాని, పార్టీని లేదా పరిపాలనను పటిష్ఠం చేయలేకపోయాయి. ఒకరితర్వాత ఒకరు ముఖ్యమంత్రులుగా వచ్చినవారు "అతని



బలహీనపడిన కాంగ్రెసు (ఐ) రాష్ట్రంలో ప్రస్తుతం ఒక విధమైన "శూన్యం" ఏర్ప

మంత్రివర్గంలో స్థానం సంపాదించలేకపోయిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు, ఆయన అనుచరులు శ్రీ అదెయ్య, శ్రీ సి. నారాయణ ఆయనను తొందరపెట్టారు. 4 వతేదీన ఆయన ఆకస్మికంగా హైదరాబాదువచ్చి, అదేరోజు సాయంత్రం హడావుడిగా పత్రికా గోష్టి ఏర్పాటుచేసి తమ ఆలోచనలను బహిర్గతంచేశారు. ఇక ఆ తర్వాత అంతా చకచక జరిగిపోయింది. రామారావు సినీ పరిశ్రమలోని పలువురు మిత్రులను కాని, రాజకీయరంగంలోని హితైషులనుకాని సంప్రదించడానికి కూడా వీలుపడనంతగా ఆయనను తొందర

Phone: 3568.



The Very First Public School
For day-Students in Nellore District

Announces its Admission into
Classes L. K. G. to VI.

A Higher Class will be Added every Year.

Best Coaching by Experienced Graduate Teachers well versed in all Aspects of Child Education.

School Bus Facility for Day Students.

A WELL MAINTAINED HOSTEL.

Applications and Prospectus can be had for
Rs. 5/— From April 19th

Miss. JOSEPHINE A. M.A., M.ED., (B.G.L.)
Correspondent and Principal,
24-1816-40, Dargamitta,
(Behind Social welfare College Boys Hostel)
NELLORE - 524 003

30,000
ఉచిత బహుమతులు

ప్రతినెలా ఒక బహుమతిపొందే అవకాశం.
కోరుకున్నవస్తువులు బహుమతిగాపొందే అనేక విధానాలు.
గ్రూప్-1 అమరావతిలో సభ్యత్వములు స్వీకరించుటకు చివరి తేది. 2-5-82.
ప్రథమ డ్రా తే 9-5-82 న

మార్కెటింగ్ కాంప్లెక్స్
19-ట్రంకురోడ్ నెల్లూరు-524001

16-4-1982 దుందుభి చైత్ర బహుళ అష్టమి శుక్రవారం

తెలుగువారికి పరీక్ష

ఎన్. టి. రామారావుగారి పార్టీ "తెలుగుదేశం" రాజకీయంగా చైతన్యవంతులైన తెలుగుప్రజలకు ఒకపరీక్ష.

మూడు దశాబ్దాలపాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ముందడుగువేసిన ఆంధ్రులు, ఈనాడు అర్థంలేని, గమ్యంలేని, లక్ష్యంలేని, రాజకీయ సిద్ధాంతంలేని, పరిణతినందిన నాయకత్వంలేని, అసంతృప్తి జీవులకు, అవకాశవాదులకు కూటమిగా ఆవిర్భవించిన ఒక ప్రాంతీయపార్టీని అభిమానిస్తారా? ప్రోత్సహిస్తారా? ఆంధ్రులు అంత అర్భకులని, ఆలోచనా రహితులని, అవజ్ఞులని, దూర దృష్టిలేనివారని మేమనుకోవడంలేదు.

ఆంధ్రలో గతంలో ప్రాంతీయ పార్టీలు పుట్టకపోలేదు. అవి రామారావువంటి సినిమా లోకంలో వున్న వారు ప్రారంభించినవికాదు. ప్రకాశం పంతులువంటి కాంగ్రెస్ కురువృదుడు, త్యాగధనుడు, ప్రజానాయకుడు; ఆచార్య రంగా వంటి సేవాపరాయణుడు, సిద్ధాంతకర్త, రైతుబాంధవుడు ప్రత్యేకపార్టీలను ప్రారంభించకుండాపోలేదు. వాటికి ప్రజాభిమానం పుష్కలంగా లభించకపోలేదు. కాని చివరకు ఆ పార్టీలేమైనాయి? ఆ నాయకులేమైనారు? అవి కాలగర్భంలో కలసిపోయాయి; వారు కడకు జాతీయపార్టీయైన మాతృసంస్థ కాంగ్రెస్‌లోనె చేరిపోయారు. ప్రజల్లో వేళ్లుపాతుకున్న, పలుకుబడికలిగిన ఆ నాయకులు ప్రారంభించిన పార్టీలనే ప్రజలు ఆదరించలేదంటే, అవి వ్యక్తిగతమైన పార్టీలుకావడం, ప్రాంతీయపార్టీలు కావడమే కారణం. ఆంధ్రప్రజల రాజకీయ చైతన్యానికి అదే ప్రత్యక్ష నిదర్శనం.

తమిళనాడు పరిస్థితి వేరు. డి. ఎం. కె. రాజకీయమైన ఆదర్శాలతో ప్రజాభిమానాన్ని చూరగొన్నదిగాదు; అధికారానికివచ్చిందికాదు. బ్రాహ్మణ అబ్రాహ్మణ తత్వం ప్రకోపించి అది ప్రజలకు వెంటబట్టి బలాన్ని పుంజుకున్నది. ఆపార్టీ నాయకులు, ముఖ్యమంత్రులైన అన్నాదురై, కరుణానిధి, ఎం. జి. రామచంద్రన్‌గారలు ఆకస్మాత్తుగా సినిమారంగం నుండి రాజకీయరంగానికి వూడిపడినవారుకాదు. ఎం. జి. ఆర్. వున్నతికి సినిమామోజు దోహదకారి అయివుండవచ్చు; కాని వారు దశాబ్దాలుగా ప్రజల మధ్య రాజకీయరంగంలోవున్న వారనే వాస్తవాన్ని విస్మరించకూడదు. శివాజి గణేశన్‌కూడా రాజకీయాలలో వుండినవాడే; నిష్కామ రాజయోగి కామరాజ నాడార్ ముఖ్యఅనుచరుడుగా వున్నవాడే. కాని, శివాజి ప్రభావం ప్రజలమీదపడలేదు. ఆ ప్రజల మీద బ్రాహ్మణేతర తత్వమే పనిచేసింది.

ఆంధ్రలో కులతత్వాలు వుండవచ్చు; వాటిప్రభావం కొంత రాజకీయాలమీద పడతుండవచ్చుకాని; ఆంధ్రులు ఏనాడూవాటికి దాసులుకాలేదు; రాజకీయదృష్టినివదలి, సంకుచితమైన ప్రాంతీయ తత్వానికి బానిసలుకాలేదు. రాజకీయంగా పరిణతినందిన అటువంటి ఆంధ్రులు ఈనాడు ఎన్. టి. ఆర్. ప్రభావానికి లోనుగావడం అసంభవంకాదా?

ఏమైనా పరిణతినందిన తెలుగు ప్రజలకు "తెలుగుదేశం" ఒక పరీక్ష. ఈ పరీక్షలో వారు విఫలురుకారనే మావిశ్వాసం. ఒక ప్రాంతీయపార్టీని ప్రోత్సహించే దౌర్భాగ్య, దివాలాకోరుతనం వారికి పట్టకూడదని మా ఆకాంక్ష.

జనవాణి

ఒక్కకన్ను లేకున్నా...!

రెండుకళ్లు లేనివారిని వికలాంగులుగా పాటించి, వారికి ప్రభుత్వం ఉద్యోగాలలో రిజర్వేషన్లు వసతి కల్పించింది. కాని ఒక కన్నుమాత్రం లేనివారిని వికలాంగుల కింద జమచేయడంలేదు. ఒకే ఒకచేయి లేనివారిని, లేదా ఒక కాలులేనివారిని వికలాంగులుగా జమచేస్తున్నారు. మరి ఒక కన్నులేనివారు వికలాంగులు కానవరం ఏమిటర్థం? నాలుగువేళ్లుండి, ఒక్కవేలు లేనివారిని కూడా వికలాంగులంటున్నారు. కాని కంటివిషయంలో మాత్రం ఎందుకు ఈ నిబంధన?

ఒక్కకన్ను లేనివారిని కూడా వికలాంగులుగా భావించి, వారికీ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి, సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

నెల్లూరు —కె. శివకుమార్‌రెడ్డి

మేము-మీరు

స్వాతంత్ర్య సమరయోధులకు...

స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ గూర్చి (9 తేది) చిన్న సవరణ. రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల నుండి పెన్షన్ దరఖాస్తులు తీసుకొని నాలుగేళ్ళయినా, అవి యింకాపరిష్కారం కాలేదు. కొన్ని దరఖాస్తులు కనబడడం లేదు. మంజూరైన వారందరికీ డబ్బు యివ్వలేదు. నిజంగా స్వాతంత్ర్యసమరంలో పాల్గొన్న కొందరి అప్లికేషన్లు కొట్టిపారేయడంకూడా జరిగింది.

కాబట్టి అన్నిట్నీ పునఃపరిశీలించాల్సి వుంది. పెన్షన్‌కోరుతూ అప్లికేషన్లు పెట్టుకున్నవారు- మంజూరైనవారు, త్రోసివేయబడినవారు, ఏ జవాబూ రానివారు- తమ అర్జీ ప్రతులను, ప్రభుత్వం నుండి వచ్చిన వుత్తరువులను నెల్లూరు సుబేదారుపేటలోని గిరిజనభవనంలో ఈ నెల 21 తేదినుంచి 25 తేదీలోగా దాఖలుచేయవలసిందిగా కోరుతున్నాను.

నెల్లూరు —బొమ్మా శేషురెడ్డి
నె. జి. స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షుడు

సంగీత తిరునాళ

నెల్లూరులో వారంరోజులపాటు జరిగిన త్యాగరాజ సంగీత ఉత్సవాలకు

-కొరవ 7 వ పేజీలో

అమ్మబడును

నెల్లూరు యిండస్ట్రియల్ ఎస్టేటులోని 165 అంకణముల స్థలములో కట్టిన 10 అంకణముల షెడ్డు, తోట అమ్మబడును. దాని, కాంపౌండు గోడలు కట్టి యున్నవి.

వివరములకు
Rtn. పొన్నక సుబ్రహ్మణ్యము,
సంతపేట - నెల్లూరు
ఫోన్లు: 3335: 7378: 5569

ఇల్లు అమ్మబడును

నెల్లూరు పాత పెన్షనర్ల లైను, నెం. 23/406 రెండస్థుల మేడ 50 అంకణముల కట్టుబడి ఖాళీ స్థలంతోసహా అమ్మబడును. 16, 17, 18 తేదీలలో పై అడ్రసులోనే సంప్రదించండి.

యం. లోకనాథం
23/406, Old Pensioners
Line Moolapeta, Nellore.



విష్ణూ!

నువ్వు అలిగి ఇంట్లోంచి వెళ్ళిపోయావని అన్నయ్య ఉత్తరం రాసింది. ఆడపిల్లవు, ఇంటర్ చదువుతున్నదానివి, ఇల్లువిడిచి వెళ్ళడం మనకుటుంబానికి మంచిదికాదు. సరేలే! నీవుకోరుకున్న, ఇష్టపడే, ప్రేమించిన నీట్యూషన్‌మాస్టరు M.S. RAO M. COM. గారితోనే పెళ్ళిజరిపిస్తాను. 'రాజా'తో సంబంధంకాన్సిల్ చేసేస్తాను. నీవేంభయపడకు. MS Raoని, అతని తల్లిదండ్రుల్ని ఒప్పించి నీపెళ్ళి శ్రావణమాసంలో ఘనంగా జరిపిస్తాము నేను, అమ్మకలిసి. నీవు ఎక్కడవున్నా ఇంటికి వచ్చేయ్! బాబయ్యదగ్గరకు రేణిగుంటకాని, అల్లూరుగాని, కావలిగాని వెళ్ళవద్దు ఇంటికిగాని, తిన్నగా డొంకరాయిగాని వచ్చేయ్. నీకోసం వేయికళ్ళతో నీ ముగ్గురు అన్నలు, అమ్మ, నేను ఎదురుచూస్తున్నాము.

నీకై ఎదురుచూసే నీతండ్రి
ఎ. బలరామయ్య

నెల్లూరు ప్రథమ అదనపు జిల్లా మునసబువారి కోర్టులో

ఓ. ఎస్. నెం. 894/75

పటాన్ రజాల్‌ఖాన్ —వాది
పటాన్ రహంతుల్లాఖాన్ మరియు యితరులు —ప్రతివాదులు

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని గౌరవనీయ కోర్టువారి వుత్తర్వుమేరకు కమీషనర్‌వారి ఆధ్వర్యములో 1-5-82 తేది ఉ॥ 9 గం.కు కమీషనర్ మరియు అడ్వకేటుగారి ఆఫీసు, డోర్ నెం. 24/24, రాంనగర్, ఉస్మాన్ సాహెబుపేట నెల్లూరు-2, ఎ. సి. స్థంభము వద్ద బహిరంగ వేలము జరుపబడును. సదరు వేలములో పాల్గొన కోరువారు 29-4-82 తేదీలోగా నెల్లూరు స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లో కమీషనరువారి పేరుతో (మూడువేలు) రూ. 3000/-లు చెల్లించి డ్రాఫ్టు తీసి కమీషనర్‌వారి వద్ద ఫైలు చేయవలయును. వేలం షరతులు కమీషనరువారి వద్ద పొందవచ్చును.

— షెడ్యూలు —

నెల్లూరు మునిసిపల్ ఏరియా కొట్టిగుంట రోడ్డు, వార్డు నెం. 6, డోర్ నెం. 86/,E F, లలో గల పూరిళ్ళు, రేకుల యిళ్ళు, ఖాళీ స్థలము, మొత్తం 25 అంకణములకు హద్దులు-[తూ] గుంజి కొండయ్య యిల్లు, ఖాళీ స్థలము. [ద] పటాన్ రహంతుల్లా సాహెబు యిల్లు, ఖాళీస్థలము. [ప] కమ్మ వెంకమ్మ ఖాళీ స్థలము. [ఉ] రోడ్డు ఈ స్థలములో కట్టివుండే రాతిగోడలు కలిగిన ఒక్కొక్కటి 3 అంకణములు కట్టుబడిగల 3 పూరిళ్ళును, ఈ యిళ్ళకు అమర్చిన తలుపులు ద్వారబంధములు, కిటికీలు, వగైరాలు ఈ స్థలంలో వుండే కుళాయిన్ని. (ప్రిలిమినరీ డిక్రీ ప్రకారము)

కొండూరు సూర్యనారాయణ
అడ్వకేటు/కమీషనరు
24/24 రాంనగర్, ఏ. సి. స్థంభం దగ్గర
ఉస్మాన్ సాహెబుపేట, నెల్లూరు-2. ఫోన్ : 5099

ST. PETER'S HIGH SCHOOL - NELLORE

Introducing English Medium

We are glad to inform that an

ENGLISH MEDIUM SECTION IN VI CLASS

will be opened from June 1982 onwards in our School. The candidates intending to join English Medium Section in VI class may contact us before the end of May 1982.

M. Venkatadri M.A., B.ED., Headmaster. Rev. Y. Anthony Reddy Correspondent.

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 93/81 O. S. No. 315/80

State Bank of India —D. Hr./Plaintiff
అక్కులరెడ్డి కొండారెడ్డి వగైరా —J. Drs./Defendents

పై నెంబరున ఇ. పి. మొత్తమును రాబట్టుటకొరకు క్రింది షెడ్యూలు దాఖలా భూములను పై కోర్టులో 3-5-82 తేది పగలు 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. పాట పాడదలచుకొన్నవారు పాడుకొనవచ్చును.

— షెడ్యూలు —

నెల్లూరు డి॥ రి॥ ఆత్మకూరు స॥ రి॥ బొమ్మవరం అగ్రహారం గ్రామం—ఆత్మకూరు తాలూకా

వ. నెం.	అ. నెం.	స. నెం.	పూర్తి విస్తీర్ణం	అనుభవ విస్తీర్ణం	తరగతి	ఏ. హెూ. క్రయం	అమానా క్రయం
1	220	314/1	ఎ. 1-99	1-99	dry	రూ. 1000/-	8000/-
2	38	673/2	ఎ. 3-75	3-75	dry	రూ. 1500/-	1875/-
3	38	674/2	ఎ. 2-73	2-73	dry	రూ. 1000/-	1365/-

యస్. మహదేవరెడ్డి
డి. హెూ. అడ్వకేటు

ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్న కూచిపూడి నర్తకి

కుమారి గౌరీకృష్ణమూర్తి ... విద్యార్థినే- విద్యలోనేకాదు, నృత్యంలో కూడా! నెల్లూరు డి. కె. డబ్ల్యు. కాలేజిలో బి. ఎ. చదువుతున్న ఈ అమ్మాయి రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్‌గా ఉంటున్న శ్రీ కె. రాధాకృష్ణమూర్తి కుమార్తె. ఆమెకు చిన్ననాటినుండి నాట్యంమీద ఆసక్తి, పసితనంలోనే కాలికి గజ్జె కట్టించారు ఆమె తల్లి దండ్రులు.

నదరు సాంస్కృతిక కార్యక్రమాలకైనా జనం రాకపోతారా, హాలు నిండక పోతుందా, మన తద్దినం గడవకపోతుందా అని, నర్వాహకుల కక్కుర్తి కాబోలు! అందువల్లనే ఈ నభానంతర కార్యక్రమాలంటే నాపోట్లకు తగని ఏవగింపు; పైగా అట్లాంటి కండూతి కార్యక్రమాల్లోని 'సంస్కృతి'మీద నాకేమంత నదభి...

అరపిల్లయిపుట్టాక అంతో యింతో ఆటాపాటా వచ్చివుండాలన్నది తెలుగువారి సంప్రదాయం. 'మధురానగరిలో' అంటూ వయస్సుకు మనస్సుకు మించిన శృంగార భావాలను అభినయిస్తుంటే, మురిసిపోవడం మనకు ఆనవాయితీ. ... నిజంగా ఆ భావాలను పలికించగల వయస్సు వచ్చేసరికి ఆ ముచ్చటలకొకసారి...



భరత ఋషికి ... గోరంటదీపం

నర్తకికి కావల్సిన రూపురేఖావిలాసా ... అంగికసౌందర్యం ఆమెఅభినయచాతుర్యానికి మరింత మెరుగులుదిద్దింది.

అంటార్కిటిక్ ధృవం- అదో క భూతల స్వర్గం!

... అక్కడి సంపద వివరీతం. ... పెరిగే మొక్కలు, ... జంతువులు, ...

INSTITUTE OF ENGINEERING TECHNOLOGY

R. R. BUILDINGS (OPP. DIST. COURT)

NELLORE—524 003.

PROVIDES YOU

AN EXCELLENT COACHING FOR

J.N.T.U. & TIRUPATI

B. Tech.

ENGINEERING ENTRANCE

Both in Telugu & English Medium

MODERATE FEE!

CLASSES COMMENCE FROM 25-4-82

For Details contact or Write to

K. V. RAMANA, A.M.I.E., Principal.



అరుణా రబ్బర్ స్టాంప్ వర్క్స్

రాయాజీవీధి - నెల్లూరు-1

మా ఖాతాదారులకు విజ్ఞప్తి!

మా కంపెనీ పేరును వుపయోగించుకొని ఆర్డర్ల కొరకు నకిలీ రబ్బరుస్టాంపు ఏజెంట్లు తిరుగుతున్నట్లు- వారివల్ల మోసపోయిన ఖాతాదార్లు మా కంపెనీకి వచ్చి తెలుపుతున్నారు.

మా కంపెనీ ఏజెంట్లుగాని, బ్రాంచీలుగాని ఏమియులేవు. మా కంపెని నెల్లూరు రాయాజీవీధిలోని "అరుణా రబ్బరు స్టాంపు వర్క్సు" మరియు "అరుణ ప్రింటర్సు" మాత్రమే.

రబ్బరు స్టాంపులు చేయుటలో 25 సంవత్సరముల అనుభవం గలిగి, నవీనము, నాణ్యతకు మన్నికకు పేరుగాంచిన మేలురకపు రబ్బరు స్టాంపులు చేయుట మా కంపెనీ ప్రత్యేకత.

రివాల్వింగు చేతి స్టాంపులు, ప్యాన్ సెల్ (పేర్లు) లక్కసైన వేసుకునే సీల్సు- యింకనూ అన్నిరకముల రబ్బరు స్టాంపులు మేలురకపు వస్తువులతో తయారుచేసి సకాలమునకు అందించగలము.

నకిలీ ఏజెంట్లను మాపేరు తగిలించుకున్న నకిలీ కంపెనీలను చూసి మోస పోవద్దని ప్రార్థన.

N B K R CAMPUS SCHOOL

(ENGLISH MEDIUM)

VIDYANAGAR-524 413, NELLORE (Dt.) A.P.

Applications are invited from the principal, N B K R Institute of Science and Technology, Vidya ... 3rd May, 1982.

మంచి అవకాశము

మీరు వినోదయాత్రకు, ఉద్యోగములకు, వ్యాపారరీత్యా విదేశాలకు వెళ్లాలనుకుంటే వీసా, పాస్‌పోర్టు అవసరము. వెంటనే మీరు పాస్‌పోర్టుకు ... మేము పాస్‌పోర్టు తీసి యివ్వగలము. ... ట్రావెల్స్ కు సంప్రదించండి! ... 150 రూ. లకే విదేశయాత్ర స్కీము ఆనందించటానికి ...

— వివరములకు

Phone : 4258, Res : 4507

అశోక ఇంటర్ నేషనల్

టూర్ వెల్సు & ట్రేడర్సు

(పూర్ణా ... ప్రక్కన)

ఆర్. ఆర్. స్ట్రీట్ : : నెల్లూరు

మేము త్వరలో ... విదేశ విహారయాత్రలో పాల్గొనండి.

1) సింగపూరు, కౌలాలంపూరు, బాంగ్‌కాక్, వగైరా

వరిపంట దిగుబడి 10, 15 శాతం తగ్గిపోవడానికి నాణ్యత క్షీణించడానికి తాలూ తరక ఒక కారణం

వరిలో తాలు తరక

[వరిపంటలో తాలూ తరకను గూర్చి మన రైతాంగం పట్టించుకో వడమేలేదు. వరి దిగుబడి తగ్గిపోవ డానికి గింజలు తాలు అయిపోవడం కూడా ఒక కారణమని తిరుపతి సైంటిస్టు శ్రీ కీర్తి వెంకయ్య అంటున్నారు. —నం]

డాక్టర్ పి. శ్యామసుందరమూర్తి
శ్రీ కీర్తి వెంకయ్య

ఎస్. వి. అగ్రికల్చరల్ కాలేజీలోని నేషనల్ అగ్రికల్చరమే రి సెర్చ్ ప్రాజెక్టుకు చెందిన అసిస్టెంట్ ప్లాంట్ ఫిజియాలజిస్టు డాక్టర్ పి. శ్యామసుందరమూర్తి, జూనియర్ సైంటిస్టు శ్రీ కీర్తి వెంకయ్య

వరిసాగులో పంట దిగుబడి తగ్గిపోవ టానికి ముఖ్యకారణాలలో ఒకటి గింజలు తాలుగా అయిపోవడం. దీనివలన గింజ మామూలుగా కనిపించినా లోపల పిండి పదార్థంలేక నాణ్యత తగ్గిపోయి దిగుబడి క్షీణిస్తుంది. సాధారణంగావరిలో 10-15 శాతం దాకా తాలుగింజలు వుంటాయి ప్రత్యేక పరిస్థితుల్లో తాలుగింజలుశాతం 50 దాకాకూడా వుండవచ్చు. తాలుగిం జలు పంటకాలాన్ని బట్టి, వాతావరణ పరి స్థితులనుబట్టి, ఉపయోగించే వంగడం, నత్రజని ఎరువులనుబట్టి అధారపడి వుం టుంది. వీడపీడలు తగిలిన పంటలలో కూడా తాలుగింజలు వస్తాయి. పురుగుల వల్ల, తెగుళ్ళవల్ల ఎప్పేతాలుగాక కాహ్య వాతావరణ పరిస్థితులపై అ ధా ర ప డి పంటిలో తాలుగింజలు కొంతశాతం ఏర్పడ తాయి (10-15 శాతం). రైతుయాజ మాన్య పరిస్థితులలో జాగ్రత్త వహిస్తే ఈ విధంగా ఏర్పడే తాలుగింజల శాతం తగ్గించవచ్చు.

వంగడం రకాలు

ఆలస్యంగా కోతకు వచ్చే రకాలలో కన్నా త్వరగా కోతకువచ్చే రకాలలో తాలుగింజలు తక్కువగా వుంటా యి. ఎందువల్లనంటే స్వల్పకాలిక రకాలలో విరుపెట్ట దశనుంచి కోతసమయందాకా వాతావరణ పరిస్థితులు గింజల అభివృ ద్ధికి అనుకూలంగా వుంటాయి. దీర్ఘకాలిక దేశవా ళి రకాలలో గింజల అభివృద్ధి సమయంలో ఉష్ణోగ్రత, సూ ర్య ర శ్మి వగైరా వాతావరణ పరిస్థితులు అను కూలంగా వుండవు. అంతేగాక పొడుగు వంగడాలకన్నా పొట్టి వంగడాలలో తాలు తక్కువగా వుంటుంది. దీనికి కారణం పొట్టివంగడాలలో కంకి పాలంలో నీటికి దగ్గరగా వుండడం. పాలంలో నీటి ఉష్ణోగ్రత వాతావరణపు ఉ ష్ణో గ్ర త కంటే ఎక్కువగా వుంటుంది. కా బ ట్టి అధిక నీటి ఉష్ణోగ్రత కంకిలో గింజల అభివృద్ధికి తోడ్పడుతుంది.

వాతావరణ పరిస్థితులు

తాలుగింజలు రబీలోకన్నా ఖరీఫ్‌లో ఎక్కువగా వుంటాయి. ఖరీఫ్‌లో ఫలదీ కరణ జరిగినతర్వాత గింజ అ భి వృ ద్ధి సరిగ్గా వుండకపోవడమే దీనికి కారణం. ఆకాశంమేఘావృతమై ఎక్కువగా వానలు పడడంవల్ల, ఖరీఫ్‌లో సూర్యరశ్మి తీవ్రత తక్కువగావుంటుంది. అందువల్ల మొక్క లలో కిరణజన్య సంయోగక్రియ తక్కు వగా వుంటుంది. అంతేగాక రాత్రి ఉష్ణో గ్రత రబీలోకన్నా ఖరీఫ్‌లో ఎక్కువగా వుంటుంది. ఈ అన్ని కారణాలవల్ల గిం జల అభివృద్ధి ఖరీఫ్‌లో బాగాక్షీణించి తాలుగింజలు ఎక్కువ అవుతాయి. దీర్ఘ కాలిక దేశవాళీరకాలు ఉష్ణోగ్రత తక్కు వగా వుండే నవంబరు, డిసెంబరు నెల లలో పూతకువస్తాయి. తక్కువ ఉష్ణో గ్రత గింజల అభివృద్ధికి హానికరం. ఏరకం వంగడమైనా ఖరీఫ్‌లో రబీలో కన్నా ఎక్కువ తాలుగింజలు కలిగివుం టాయి. ఖరీఫ్ పం ట ల దిగుబడి రబీ పంటల దిగుబడికంటే తక్కువగా వుండ డానికిది ఒక ముఖ్యకారణం.

నత్రజని ఎరువు

నత్రజని ఎరువుల వాడకంవల్ల పంట దిగుబడులు అధికమవుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. ఐనా నత్రజనిని సిఫారసుచేసిన మోతాదుకంటే ఎ క్కు వ వేస్తే తాలుగింజల శాతంకూడా ఎక్కువ

-కొరవ 8 వ పేజీలో

N B K R CAMPUS SCHOOL
(ENGLISH MEDIUM)
VIDYANAGAR-524 413 - NELLORE (Dt.) A.P.

Applications on plain paper are invited for the post of a Lady Teacher for the English Medium School.

QUALIFICATIONS :- A Trained graduate in Humanities, preferably with previous experience. Non-graduates having Teacher's Training Certificates may also be considered. Candidate who can speak fluent English will be preferred.

SALARY:- Commensurate with qualification and experience.

Applications are to reach the principal, N B K R Institute of Science and Technology, Vidya nagar-524 413 on or before 3rd May, 1982.

CORRESPONDENT.

జగదేవిపేట గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

యిందుకూరుపేట కాలూకా జగదేవిపేట గ్రామపంచాయితీకి ఈ క్రింది తెలియపరచబడిన వస్తువులు సప్లయి చేయుటకు తేది 26—4—82 మధ్యా హ్నం 2-30 గంటలకు టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు దాఖలు చేసు కొనువారు ఈ క్రింది తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసికొనవచ్చును. సదరు ధరావత్తు చెల్లించని టెండర్లు చెల్లవు. దాఖలు అయిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3 గం॥ సర్పంచ్‌గారి సమక్షములో లేదా వారి అనుమతిపొందిన వారి సమక్షములో తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వస్తువుల వివరము	ధరావత్తు
1	1982-83 సం॥ స్టేషనరీ సప్లయి చేయుట	10-00
2	1982-83 సం॥ ఫెనాయిల్, బ్లీచింగ్ పౌడరు సప్లయిచేయుట	10-00
3	1982-83 సం॥ ఆరోగ్యకాంక్ష సిబ్బందికి కాకి యూనిఫారం, తలపాగలు సప్లయిచేయుట	10-00

ఇక్కా రంగారెడ్డి,
సర్పంచ్,
జేబూరు బిట్ 2 గ్రామపంచాయితీ జగదేవిపేట.

మాజీ ఐ.జి.పి. విమర్శ

పోలీస్ అధికార పార్టీకి ఎందుకు ఒదిగి వుండాలి?

'వివిధ రంగాలలోని విజ్ఞానవంతులను సమీకరించి, జాతీయ అంతర్జాతీయ విష యాలపై సమాలోచన జరిపించి, నిర్మా ణాత్మకమైన అలోచనలను సమా జా నికి కందించడానికి' 'విశానవేదిక' (Forum for Enlighten ment) అనే మంచి పేరుతో ఒక కొత్తసంస్థ ప్రారంభమైంది. సాధారణంగా యిట్లాంటి కార్యక్రమాల్లో పాల్గొనని బుద్ధిజీవి, వి.ఆర్. కాలేజి మాజీ మేనేజరు శ్రీ బి.వి. రమణారెడ్డి ఈ వేది కకు అధ్వర్యం వహిస్తున్నారు.

రిటైర్డ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ శ్రీ కె. రామచంద్రారెడ్డి మార్చి 31 తేదిన ఈ వేదికను ప్రారంభించారు. 'పోలీస్-ప్రజలు' అనే విషయంపై అడిష నల్ జిల్లాజడ్జి శ్రీ ఎ. వీరన్న అధ్యక్షతన సదస్సు జరిగింది.

వ్యాయశాస్త్రకోవిదుడు, వి.ఆర్. లా కాలేజి మాజీ ప్రిన్సిపాల్ ప్రొ ఫె స ర్ వి. వాలసుబ్రహ్మణ్యం దేశంలో వాపా టికీ పెరిగిపోతున్న అవినీతి, దౌర్జన్యం వగైరా రుగ్మతలనుంచి బయటపడడానికి ప్రజల్ని వివేకవంతులు చేయాలన్నారు; పోలీస్ వ్యవస్థలో మార్పులు రావాలని అంటూ, పోలీసుల్ని రెండవతరగతి పౌరు లుగా చూస్తున్నామని, వాస్తునిజంగా అంత ద్రోహంగా వ్యవహరిస్తున్నారా అని ఆయనన్నారు. ఆయనెప్పుడూ పో లీ స్ స్టేషన్లలో జరిగేదేమిటో తె లు సు కో ని వుందరు!

శ్రీ కె. వి. రెడ్డి దేశం గొప్పనంపోదా న్నెందుకొంటూందంటూ, ప్ర మా ణం ఈనాటి హృదయదౌర్బల్యాన్ని పోగొట్టు కొని బలపడాలని; అవినీతి అంతగొంది తనం అన్ను వి అంటుకొడ్యం మా ది రి వ్యాపించివున్నాయని అన్నారు. పోలీసు వారు ప్రజలతో మంచి సంబంధాలు కల్గి వుండాలని; మర్యాదగా మాట్లాడడం, విరునవ్వులతో జవాబివ్వడం నేర్చుకోవాలని అన్నారు. సాధ్యమా?

శ్రీ రామచంద్రారెడ్డి బాలారిష్టయాలు స్వేచ్ఛగా, కుండబద్దలుకొట్టినట్టుచెప్పారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం మరగుజ్జు పరిమాణానికి వచ్చిందన్నారు; ప్రజాభి ప్రాయాన్ని రూపొందించాల్సిన మేధా వులే అ ధి కా రా ని కి దాసులై పోయా రన్నారు; రాజకీయవాదులు పదవులకోసం

-కొరవ 10 వ పేజీలో

సభలు

మహిళలకు మాత్రమే

25, 26, 27 తేదిలలో సుదర్శనమ్మ మహిళా మండలిలో (మ్యుదాను బస్టాండ్ సమీపమున) వస్త్రములు "ప్రదర్శన-అమ్మకం" జరుగుతుంది. శ్రీ లందరికి ఇదే మా ఆహ్వానము క్రొ త్తకోట, గద్వాల్, కాశి ప్రింట్స్, టూటీ ప్రింట్స్, కల్ప ప్రింట్స్, పిఫాన్స్, ప్రింటెడ్ సిల్క్స్ రాజకమల్, కోటా, వీరలు, బేబి ఫ్రాక్స్, కుషన్ కవర్స్, పోఫాబెడ్స్.
ప్రత్యేక ఆకర్షణ 100 రూపాయలకు 3 వీరలు, 2 రవికలు.

-సి. గిరిజారెడ్డి, సెక్రటరీ.

మాముడూరు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, కొదలపూరు పంచాయితిసమితి, మాముడూరు గ్రామ పంచాయితీలో ఈక్రింద వివరించిన పనులు చేయుటకుగాను సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తేది 26—4—82 సాయంత్రం 3-30 గంటల లోగా గ్రామ సర్పంచ్‌వే గాని, లేక వారి అనుమతిపొందినవారివే గాని, పంచా యితీ కార్యాలయంలో స్వీకరించబడును. తిరిగి అదే రోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరగు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరం	ఎస్టిమేటు	డిపాజిట్టు
1.	గ్రామంలోని వి. పెంచలురెడ్డి ఇంటి నుంచి, జి. వి. సుబ్బారెడ్డి ఇంటివరకు టి. సుబ్బారెడ్డి ఇంటి నుంచి ఎస్. కె. కాలేజీ ఇంటి వరకు గ్రావెలు రోడ్డు వేయుట	1700/-	100/-
2.	ఉప్పలమూడి రోనిరెడ్డి ఇంటినుండి ఉప్పుల మూడి పెంచలురెడ్డి ఇంటివరకు డ్రైనేజీ	1700/-	100/-
3.	గొబ్బేటి వెంకటసుబ్బారెడ్డి ఇంటినుండి నంద్యాల అంకిరెడ్డి ఇంటివరకు సైడు డ్రైనేజీ	1900/-	100/-
4.	విరుపూరు బేజర్ల రోడ్డునుంచి ఉప్పులమూడి పెంచలురెడ్డి ఇంటివరకు గ్రావెలు రోడ్డు నిర్మాణము	1800/-	100/-
5.	ఎస్. కె. కాలేజీ ఇంటినుంచి బండామాను వరకు గ్రావెలు రోడ్డు నిర్మాణం	2500/-	150/-

లక్ష్మి పిచ్చిరెడ్డి,
సర్పంచ్,
గ్రామపంచాయితీ-మాముడూరు

ఈ నష్టానికి బాధ్యులు ఎవరు?

జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జి అవసరం ఎంతుందనేది అందరూ గుర్తించారు. ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతోంది. అప్పుడప్పుడు రోడ్లు మూసివేసి ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. రోడ్లు మూసివేయడంవల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తారు. ఇదంతా ప్రభుత్వ ఖర్చుతో జరుగుతుంది. ఇందుకు భిన్నంగా నెల్లూరులో ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రజల సొమ్ముతో జరుగుతోంది. ఈ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైనప్పటినుంచీ ఎన్నో అవాంతరాలు ఏర్పడ్డాయి. ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైన తర్వాత ఎన్నో ప్రమాదాలు జరిగాయి. రోజు విడిచి రోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే వుంది. ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైన తర్వాత ఇప్పటివరకు ఎన్ని ప్రమాదాలు జరిగాయో, ఎంతమంది గాయపడ్డారో, ఎంతమంది మరణించారో ఎవరూ లెక్కలు చెప్పలేరు. ఎవరూ చెప్పరు కూడా. ఎందుకంటే ఈ ప్రమాదాలకు బాధ్యులు ఎవరో తేల్చడం కష్టం కాబట్టి.

నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వర్గం తెలుగుదేశానికి వలసపోతుందా?

నెల్లూరు ముచ్చట్లు
విలేకరుడు

జనార్ధనరెడ్డి

రెవిన్యూ విద్యుత్ మంత్రి శ్రీ ఎ. జనార్ధనరెడ్డి 15 తేది నెల్లూరు వచ్చారు: 19 తేది రాత్రిదాకా వుంటారు. 20 ఉదయం మద్రాసుమీదుగా విమానంలో హైదరాబాదు వెళ్తారు.

పెళ్లకూరు

మంత్రితుల్యుడు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి ఈరోజు(16 తేది) వచ్చారు: 19 తేది రాత్రి హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ ఎక్కుతారు.

కలెక్టరు బదలీ?

కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబును, ఎస్. పి. శ్రీ హనుమంతరెడ్డిని బదలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయని ఒక అవధి కావార్త.

అదిగోపులి ఇదిగోతోక అనే ఇలాంటి వదంతులు ఇటీవల తరచుగా వినవస్తున్నాయి. కాని ఈసారిమాత్రం ఆ "పులి" నిజమైనదిగానే కనపడుతున్నది.

ఆ ఉత్తరువులు యింతవరకు నెల్లూరు వరకు రాలేదు. రెవిన్యూమంత్రి నెల్లూరులోనేవున్నారు. అటువంటిదేదైనా వుంటే ఆయనకు తెలియకుండా వుంటుందా?

జిల్లాపరిషత్తు

17 తేది సమావేశం జరగబోతూంది: గతంలో డి. డి. ఒ. విషయంలో దండవేయబడ్డ సుందరరామయ్యకే ఈసారి శేష్మా విషయంలో కంకణంకట్టాలని పరిషత్తు ప్రతిపక్షం తలపోస్తున్నదట. అధికారపక్షమూ అప్రమత్తంగానే వున్నట్టుంది.

పోరాటపటిమ్య ఏపాటిమాత్రం తెలియదంలేదు. పాపం, ఓరేపల్లి ఇటువంటి దెబ్బలకు తట్టుకోగలిగిన దృఢకాయుడు కాదు!

జిల్లా కాంగ్రెస్

అధ్యక్షుడుగా మాజీ 'ఆంధ్రసేనా'ధిపతి శ్రీ మాచాల జానకిరాం నియమింపబడినాడనే వదంతులలో నిజంలేదు.

జిల్లా అధికార్లబదలీ, జి. కాం. అధ్యక్షత రాష్ట్రరాజకీయాల రక్తికి సూచనలుగా వుంటాయి!

సోమశిలలో ఏదైనా లోపం ఏర్పడిందా?

సోమశిల డయాఫ్రమ్ వాల్‌లో లీక్ ఏర్పడిందని, పైన నిర్మాణమైన కట్ట ఒకవైపు క్రుంగిందని, రెండోవైపు పైన రంగుసున్నపోస్తే బయటకువచ్చాయని, డయాఫ్రమ్ గోడలో లోపం ఏర్పడిందనడానికి ఇవి నిదర్శనాలని ఆత్మకూరు తాలూకావాసి ఒకరు యిప్పుడే వచ్చి చెప్పిపోయారు.

అంతపెద్ద లోపంఏర్పడితే ఈపాటికే అలజడి కలిగివుండదా? దృవపడేవరకు నమ్మలేము.

టెన్నిస్‌వీరులు వస్తున్నారు!

టెన్నిస్ ఏరులవదగిన హేమాహేమీలు నెల్లూరు రాబోతున్నారు. మెక్లిన్‌స్కల్ 18 తేది మొదలు 25 తేది దాకా అఖిలభారతస్థాయిలో టెన్నిస్ పోటీలు జరుపుతుంది: అందులో రామనాథన్‌కృష్ణన్, ఎలాంగోవన్, శంకరకృష్ణన్, టి. ఎం. బాలసుబ్రహ్మణ్యం ప్రియదర్శి, నందన్‌బాల్, ఫిపర్నా వగైరాలు పాల్గొంటారు. క్రీడాకారిణులుకూడా పాల్గొంటారట.

టెన్నిస్ ప్రియులకు అరుదైన అవకాశం.

కె. ఆర్. ప్రింటర్స్
రంగువారివీధి, నెల్లూరు

*

15 తేది రెవిన్యూమంత్రి శ్రీ జనార్ధనరెడ్డిగారిచే ప్రారంభించబడింది.

*

ఏ ప్రింటింగు పని కావలసినా రావచ్చు. ఆర్డరివ్వవచ్చు.

Neat Execution
Prompt Delivery

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 'తెలుగుదేశా'నికి వలసపోతాడా? పోయేట్టయితే ఎప్పుడు? - ఎక్కడ విన్నా యిదేప్రశ్న.

ఈవారంలో శ్రీనివాసులురెడ్డి హైదరాబాదు నుంచివచ్చి, నాయుడుపేట, సూళ్లూరుపేట, గూడూరువగైరా ప్రాంతాల్లో తన అనుచరులను కలుసుకోవడం, మంతనాలు జరపడంతో ఈవదంతికి క్రొత్త ఊపిరి వచ్చినట్లయింది. చిన్నగూడూరులో సమావేశమట; సోమవారం కాబోలు నాయుడుపేటలోనట. ప్రతిచోటా ఆయన వర్గీయులందరూ 'తెలుగుదేశం'లో చేరిపోవాలనే కోర్కెను దాదాపు ఏకగ్రీవంగా వెలిబుచ్చినట్లున్నారు. గూడూరులో అయితే, అది తిరుగుబాటా అనిపించేంత ఉద్రేకంగా ఉండిందంటారు. నాయుడుపేట, గూడూరుసమితి రాజులు 'తెలుగుదేశం' లో చేరాలని ఉరవురలాడడమే గాక, చేరకపోతే ఇక తమకు రాజకీయ భవిష్యత్తుండదనికూడా అంటున్నారట.

వాళ్ళేకాదు; నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికూడా అదేరణిలోనే వున్నాడని; తమ్ముడు అనిర్ణయంగా వుండటాన్ని విసుక్కుంటున్నాడని అంటున్నారు

ఐతే శ్రీనివాసులురెడ్డిమాత్రం యిప్పుడే 'తెలుగుదేశం' లో చేరడానికి అంత సుముఖంగా వున్నట్టులేదు, ఇప్పుడు చేరితే, మంత్రిపదవి రాలేదని చేరినట్టుంటుందని, అవకాశవాద మనిపించుకుంటుందని ఆయన సంశయిస్తున్నట్టుంది.

రేపు క్రొత్తమంత్రుల జాబితాలో తన పేరుఖాయంగావుంటుందని ;ఆజాబితావెల్లడైనతర్వాత,పదవితిరస్కరించి, అప్పుడు తెలుగుదేశంలో చేరితే హీరోయిజంగా వుండడమేగాక, తన నిజాయితీకూడా వెల్లడవుతుందని ఆయన భావిస్తున్నట్టు ఆయన అనుచరులు కొందరంటున్నారు. ఐతే ఆ జాబితాలో ఆయనపేరు లేకపోతే, అప్పుడు పార్టీమార్పుకూడా యింకా న్యాయంగావుండదా అని కొందరు అడిగారని: కాని అటువంటిపరిస్థితి ఏర్పడదనే గట్టి నమ్మకంతో శ్రీనివాసులురెడ్డి వున్నాడని అంటారు.

నాయుడుపేటసమావేశానికి, గూడూరు సమావేశానికి తేడావున్నట్టుంది నాయుడుపేట సమావేశంలో శ్రీనివాసులురెడ్డి తెలుగుదేశంలో చేరడం ఖాయమేగాని, అయితే అందుకు కొంతకాలం పట్టవచ్చు నన్నభావం వ్యక్తమైనట్టుంది. పైగా ఆ సమావేశంలో ఆయన మరొకమాటకూడా వచ్చిందట- ఆయన కాంగ్రెస్‌లోవుంటే, ఆయన ఒక్కడికి టికెట్ వస్తుందేమో! అదే 'తెలుగుదేశం'లో అయితే మరికొంతమందికి టిక్కెట్లు తెచ్చుకోగలంగదా!' అన్నారట. దీన్నిబట్టి ఆయన 'తెలుగుదేశం' లో చేరడం ఖాయమనే అనుకోవచ్చు.

గూడూరు సమావేశంలో వెంటనేపార్టీ మారాలన్న ఒత్తిడి ఎక్కువగా వచ్చినట్లుంది జిల్లా అధికారులు పాక్షికంగా వ్యవహరిస్తున్నారని. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఐనే అంటిపెట్టుకొని వుండడం వల్ల ప్రయోజనం లేదని శ్రీనివాసులురెడ్డి వర్గీయులు నిష్కర్షగా చెప్పారట.

ఈ ఒత్తిడినిబట్టి, కాంగ్రెస్ ఐలో తనకు పట్టు లేకపోవడాన్నిబట్టి, రామారావు పార్టీలో తనకు ద్వితీయస్థానం రాగలదనే ఆశ వుండటంబట్టి, శ్రీనివాసులు రెడ్డి వారంరోజుల్లోనే 'తెలుగుదేశం'లో చేరినా చేరవచ్చునని రాజకీయ వార్తాహరుల వర్తమానం.

కోర్టు సెలవులు

జిల్లా సబ్‌కోర్టులకు 26 తేదినుంచి వేసవి సెలవులిచ్చారు, మున్సిఫ్ కోర్టులకు మే 6 తేదినుంచి! అన్నికోర్టులూ జూన్ 7 తేది పునఃప్రారంభమౌతాయి. అడిషనల్ జిల్లాకోర్టు వెకేషన్ కోర్టుగా పనిచేస్తుంది!

చేరలేదు

తాను, కోవూరు సమితి ప్రెసిడెంటు శ్రీ మోహనరావు 'తెలుగుదేశం'లో చేరామనేవార్త నిజంకాదని శ్రీ కోడూరు శ్రీరంగారెడ్డి చెప్తున్నారు. "మేమందరం మాట్లాడుకొని చేరాలి. వ్యక్తిగతంగా ఒకరిద్దరు చేరేప్రశ్నలేదు అన్నాడాయన. "అందరం" అంటే ఎవరెవరోమరి! పెళ్లకూరు సన్నిధినుండి వార్త చేరాడాయన.

తెలుగుదేశం

వి. ఆర్. లా సొసైటీ మాజీ ఛైర్మెన్, విద్యార్థినాయకుడు శ్రీ చెన్నారెడ్డి పెంచలరెడ్డి తెలుగుదేశంలో చేరారు.

ఈ వారానికి స్కోర్‌బోర్డు ఇదే!

జనవాహిని

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేఖరిగా రిటైరైన అనుభవజ్ఞుడు సమర్థుడు అయిన శ్రీ నలుబోలు గోపాలకృష్ణయ్య ప్రధాన సంపాదకుడుగా, మాజీమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రకాశకుడుగా వెలువడిన వారపత్రిక 'జనవాహిని' ప్రథమసంచికను 15 తేది రిటైర్డు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' అసిస్టెంట్ ఎడిటరు శ్రీ పి. ఎస్. రంగస్వామి ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర మాజీమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. డాక్టర్ మరుపూరు కోదండరామరెడ్డి అధ్యక్షత వహించారు. రాజకీయాలకు అతీతమైన ఈపత్రికను అందరూ ప్రోత్సహించాలని వెంకటరెడ్డిగారు విజ్ఞప్తిచేశారు.

గోపాలకృష్ణయ్య చెయ్యితిరిగిన పాత్రికేయుడు; ముప్ఫయ్యేళ్ళ అనుభవజ్ఞుడు; అవగాహనకలవాడు; బాగా పరిచయాలున్నవాడు. తనపత్రికను నెల్లూరు పత్రికలకు భిన్నమైనదిగా నిరూపించుకోగలడని మాప్రగాఢ విశ్వాసం!

"జనవాహిని"కి మాహృదయపూర్వక శుభాకాంక్షలు.

సెంట్రల్ బ్యాంకు

నె. జి కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు ఉపాధ్యక్షుడుగా శ్రీ దివి వెంకురామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన గట్టుపల్లి నివాసి.

దీక్షలు

పి. డబ్ల్యు. డి. కి చెందిన లస్కర్లు, వగైరా వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది పదిరోజులనుంచి ఆఫీసుఎదుట గుడారంవేసి నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఎస్. ఇ. దాదాపు వందమందిని బదలీచేశాడట ఇది అక్రమమని వీరి వాదన. అధికార్ల ఇళ్లలో వెట్టిచాకిరీ రద్దుకావాలనేది ఇంకొక కోర్కె. ఐతే ఇవి సాధారణంగా జరిగే బదలీలేనని అధికారులు చెబుతున్నారు. ఎస్. ఇ. మాత్రం నోరు విప్పడంలేదు.

ఎస్. ఇ. శ్రీ పి. సీతారామరాజువంటి అలౌకికులు, కోరివిడికిలి మనుషులు ఈ కాలానికి తగరు. ఆయన తానే అడిగి నెల్లూరునుండి కదలడం వరువుగా వుంటుంది.

—కొరవ 7 పేజీలో



విజయీభవ!

మాకు ఆప్తుడు, స్నేహపాత్రుడు - విద్యార్థి ఉద్యమాలలో విజయుడైన యువనేత
యువజన రాజకీయాలకు ఉత్తేజం కల్గించగల ఉత్సాహి

చెన్నారెడ్డి పెంచలురెడ్డి

వి. ఆర్. కాలేజి విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు - వి. ఆర్. లా సొసైటి మాజీ ఛైర్మెన్

"తెలుగుదేశం"

పార్టీలో ప్రవేశించడం నిష్కల్మష రాజకీయాలకై తపించే యువతరానికి ఆనందదాయకం.

ఆయనకు మా విజయాకాంక్షలు.



దిగ్విజయీభవ!

-వై. చలపతిరావు, బి. కాం., బి. ఎల్.,
గూడూరు గ్లాస్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ అధ్యక్షులు.
వి. ఆర్. లా సొసైటీ మాజీ కార్యదర్శి.

పిసిసి అధ్యక్షత

(మొదటి పేజీ కొరవ)

తున్నందున. రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్నందున. వెంటనే ఒకనిర్ణయం ప్రకటిస్తే కనీసం 35 మంది శాసనసభ్యులు-ముఖ్యంగా కొందరు హరిజన గిరిజన వర్గాలు కొత్తపార్టీలో చేరుతారని అయ్యవకు అక్కపెట్టడం జరిగింది. అయితే వివరము వెలువరించలేదువ్వారు.

అయితే ఈలోపునే ఎన్.టి.ఆర్ పార్టీ తెలుగుదేశం అధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన ఊరేగింపు, బహిరంగ సభ పూర్తయింది.

కాని అందులో ఆయనచేసిన ప్రసంగం రాజకీయవేత్తలు తొలిమెట్టుపైనుండి చేయవలసినదికాదని పలువురు వ్యాఖ్యానించారు. రామారావు ప్రసంగంలో పరిణతిలేదు. హుందాతనం కొరవడింది. ప్రకాశంపంతులుపై విసుర్లు విసరడంతో పాటు, ప్రభుత్వ వైఫల్యాలగురించి చేసిన విమర్శలుకూడ పేలవంగా వున్నాయి. శ్రీ రామారావు చేసినవ్యాఖ్యలు సహజంగానే కాంగ్రెసు (ఐ) కి వాటంగా దొరికాయి. ఎన్.టి.ఆర్‌పై కాంగ్రెసు (ఐ) నాయకులు, ప్రకాశంపంతులు అభిమానులుకూడ విమర్శల పరంపర కురిపిస్తున్నారు. రామారావుకు ఇది ఆదిలోనే హంసపాదు అయినప్పటికీ, రానున్న రాజకీయ పోరాటాలకు మంచి గుణపాఠంకూడ.

* * *

పిసీ కథానాయకుని రాజకీయ పాత్ర పోషణ విషయం ఇలా వుండగా, ఇక ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య గత వారాలుగా సాగించిన రాజకీయ నాటకానికి తెరపడిపోయింది. శ్రీ అంజయ్య ఢిల్లీ వెళ్ళి రావడంతో "పంచాయితీరాజ్ కాంగ్రెసు" దోర్డు తిరగబడింది. "చేస్తే మనిషిని కానవే" పద్ధతిలో అంజయ్య పత్రికలను అడ్డంపెట్టుకుని ఢిల్లీలో రాయబారాలు సాగించారు. ఢిల్లీ పిలుపుల గురించి అయన ఎంతగానో ప్రచారం చేసుకున్నారు. చివరకు ఏరా ఢిల్లీవెడితే అయనతోమాట్లాడింది ప్రధాని రాజకీయ వ్యవహారాల కార్యదర్శి భోతేదార్, ప్రణబ్‌ముఖర్జీ, కరుపయ్యమూపనార్‌లు మాత్రమే. అపలు పార్టీ అధినేత శ్రీమతి ఇందిరాగాంధీతో అయనముచ్చట్లు మూడే మూడునిముషాలలో ముగిశాయని రాజకీయ వర్గాలవారు చెప్పుకుంటున్నారు. అంజయ్య చివరకు పి. సి సి. (ఐ) అధ్యక్షపదవిపైతే బాలునే స్థితికి వచ్చారు. పి. దామ పి.సి.సి. అధ్యక్ష పదవిలో వుండడం ఇష్టంలేని సహకార మంత్రి శ్రీ ఎన్. అమరనాథరెడ్డికికూడా ఈ ప్రతిపాదన ఇష్టమే. దాసు ను మంత్రివర్గంలోకితీసుకొని అంజయ్యకు పి.సి.సి. (ఐ) అధ్యక్షపదవి అప్పచెప్పాలన్నది విద్యూరంగా వున్న ఈ ప్రతిపాదన సారాంశం.

* * *

మాజీ ముఖ్యమంత్రులలో ఒకరైన శ్రీ మర్రి చెన్నారెడ్డి పంజాబ్ గవర్నరుగా నియమితులుకావడంతో ఇక రాష్ట్రరాజకీయాలలో భాగీగావున్న మాజీ ముఖ్యమంత్రులుగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి. శ్రీ జలగం వెంగళరావు మిగిలారు. వెంగళరావు ఇటీవల బాగా వార్తలలోకి వస్తున్నారు.

వెంగళరావు స్వయంగా ఎట్టి అభిప్రాయాన్నీ పత్రికలకు చెప్పడానికి ఇష్టపడడంలేదు. కాని అయన ఎన్.టి.ఆర్ పార్టినిమాత్రం ప్రయివేటు సంభాషణలలో తీవ్రంగా విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ (ఐ) వాయకుల వైఫల్యాలను అయన ఆనందంతో గమనిస్తున్నారు.

అయితే అయననేసమ్ముకున్న అయన అనుచరులు కొందరు తిరుపతిలో సమావేశమయ్యారు. వెంగళరావు ఈ సమావేశంలో పాల్గొనలేదుకాని, సమావేశాన్ని వ్యతిరేకించలేదు, తిరుపతి సమావేశంలో ఎట్టినిర్ణయాలు తీసికోలేదు. అయితే వెంగళరావువర్గం బలసమీకరణకు దీనిని నాందిగా కొందరు చెబుతున్నారు. శ్రీ వెంగళరావు కాంగ్రెసు(ఐ)లో వేరే వాగుంటుందని కాంగ్రెసు(ఐ)లోనే కొందరు కోరుకొంటున్నారు. వెంగళరావుకూడ ఇటీవల శ్రీమతి గాంధి నాయకత్వంపై వేసే విమర్శల తీవ్రత తగ్గింది. అయితే వెంగళరావును పార్టీలోకి ఆహ్వానించే బలహీన స్థితిలో శ్రీమతి ఇందిరాగాంధి వున్నదా?

రాష్ట్ర రాజకీయాలలో ఒకవిధమైన స్తబ్ధత ప్రస్తుతంనెలకొనివుంది. కాంగ్రెసు (ఐ) బలహీనతను స్వలాభానికి వినియోగించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్నికలే సహజంగా రాజకీయపార్టీల బలాబలాలకు కొలమానాలు. ఎన్నికలు సమీపిస్తేగాని ఎవరు ఏమిటో స్పష్టంగా బయటపడదు. ○

మేము - మీరు

(2 వ పేజీ కొరవ)

సమీక్షిస్తూ (మార్చి 26) అవి ఎనిమిదేళ్లుగా జరుగుతున్నాయని రాశారు. అది సరికాదు. ఆ ఉత్సవాలు పద్నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్నాయి.

వంజుండయ్యగారి వేణుగాన కచేరి రక్తికట్టలేదన్నారు. అయనగొప్ప విద్వాంసుడు. అయన కచేరి రక్తిగట్టకపోవడమన్నదేలేదు. ఆ రోజుకూడా కచేరిఎంతో రసవత్తరంగా సాగింది.

నెల్లూరు —పి. కోటయ్య ○

(6 వ పేజీ కొరవ)

లాటరీ విజేత

భాగ్యలక్ష్మి పండు ఈసారి మన జిల్లాకు దక్కింది. ఆ అదృష్టవంతురాలు-అల్లూరు వాస్తవ్యురాలు శ్రీ వేలేటి శంకరయ్య. అయన టిక్కెట్టుకు లక్షరూపాయల ప్రథమ బహుమతి దక్కింది. కంగ్రాట్యులేషన్స్.

తోడేరు హత్య

పొదలకూరు మండలి తోడేరు గ్రామ కక్షలకు ఒక ముద్దాయి బలైపోయాడు. ఒంటేరుబత్తిసరవయ్య(70)అనేవ్యక్తిని 8 తేది మధ్యాహ్నం కొంతమంది గ్రామస్తులు గొడ్డలితో పాశవికంగా నరికిచంపారట. వరవయ్య మాజీ సమితి అధ్యక్షులు శ్రీ కాకాని రమణారెడ్డి బంధువు.

దొంగతనం

కస్తూరిదేవినగర్‌లో కాపురమున్న విశ్వనాథరెడ్డి టీవర్ సర్వేశ్వరయ్య వరుసబంగారు 6 తేది పూరికిపోయారట: 11 తేది తిరిగివచ్చేసరికి యిల్లు దోపిడికి గురైందట. 20 పవర్ల బంగారు నగలు, 14 వెండివస్తువులు దొంగిలించబడ్డాయట. పాపం, లబోదిబో అంటున్నారు. పోలీసుకు రిపోర్టుచేశారు. ఇంతవరకు అయితే ఎవరూ వున్నట్టులేదు. ○

రాయవరపు శంకరయ్య అండ్ సన్స్

క్లాత్ మర్చంట్సు

ట్రంకురోడ్డు, నెల్లూరు-524001

ఫోన్ : 3138

14-4-82 తేదీన జరిగిన వెనిఫిట్ స్కీములోని డ్రాలలో గెలుపొందిన వారి వివరములు :

1) గ్రూపు నెం. 30, డ్రా నెం. 11 గెలుపొందినవారు నెం. 36. మలిరెడ్డి సైమావతిగారు, 20/442. కోనేటి మిట్ట, మూలపేట-నెల్లూరు.

2) గ్రూపు నెం. 31, డ్రా నెం. 7 గెలుపొందినవారునెం.110.కె. రామమ్మ గారు W/o. శేషయ్య గారు.కమ్మపాలెం కోవూరు పో॥ నెల్లూరు జిల్లా.

3) గ్రూపు నెం. 32 డ్రా నెం. 4 గెలుపొందినవారు నెం. 62, ఇ. శేషమాంబగారు, C/o. ఇ. వి. కర్మ గాంధీనగర్, నెల్లూరు.

4) గ్రూపు నెం. 33 డ్రా. నెం. 3 గెలుపొందినవారి నెం. 59 శ్రీ పి. సి. కృష్ణమోహన్ 15/76. బృందావనం, నెల్లూరు.

మరా : ప్రస్తుతము 34వ గ్రూపు జరుగుచున్నది, కావున మెంబర్లుగా చేరగోరుచున్నాము.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది యేమనగా—

నా తండ్రిగారైన యిస్కా వెంకటరమణారెడ్డి నెల్లూరు ట్రంకురోడ్డు, A C Buildings Shop No. 2 లోని డీలక్స్ కూల్‌డ్రింక్స్ అను పేరుతో వ్యాపారము జరుపుచున్నాడు. తాను ఇటీవల వివరితమైన దుర్వసనములకు లోబడి తనకు వుండుకున్న A. C. Buildings లోని Deluxe Cool Drinks కు సంబంధించిన సోడా మెషిన 1/2 H. P. motors-2, 3 H. P. motor-1, Bargava Compressor-1, Condensor-1 290 Ft. Iron pipe కలిగిన ice box Sunmica చేయించిన బస్‌బంద్లు 4. సోడా & క్రమ్ బాటిల్స్ Water Cooler box-1, మరెక్కడా యావత్తు సామానులు గుడ్‌విల్‌తోసహా పరాధీనములు చేయుచున్నట్లు తెలిసినది. సదరు ఆస్తి పిత్రార్జితమై నాకుగూడ అందులో భాగం వున్నందున అట్టి ఆస్తి మాతండ్రి యెలాంటి పరాధీనము చేసినా అది నా హక్కును బద్దగించవని తెలియజేయడమైనది. యిందును తప్పినయెడల మేముతీసుకొను యావత్తు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

—యిస్కా శ్రీధర్‌రెడ్డి.

22/653/1. త్రావడ్డుపేట-నెల్లూరు-3

ఆల్విన్

రెఫ్రిజిరేటర్



నెల్లూరు జనరల్ ఏజెన్సీస్

బాబు ఎలక్ట్రానిక్స్

కనుపర్తిపాడు, నెల్లూరు

ఫోన్ 1412

వెంకటగిరి గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

వెంకటగిరి గ్రామపంచాయితీ దొంతాలో యీ దిగువ పనులను కాంట్రాక్టు చేయదలచినవారు 1982-83 వ సంవత్సరమునకు అవసర వస్తువుల సప్లయి చేయుటకొరకు తమ టెండరు అర్జీలను వెంకటగిరి గ్రామపంచాయితీ కార్యనిర్వాహకాధికారి వారికి ధరావత్తు రసీదును జతపరచి తేది 26-4-82 సోమవారము సాయంత్రం 2 గంటల లోపల అందజేయవలయును. అదేదినము 3 గం. 4-30 గం. టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. వివరములు కార్యాలయము పనివేళ కార్యాలయందు తెలుసుకొనవచ్చును.

ప. నెం.	పని పేరు	ఎస్టిమేటు	ధరావత్తు
1.	కట్టెబజారులో జి. లక్ష్మీనారాయణమ్మ ఇంటి వెనుక పబ్లికుకక్కసు నిర్మాణపు పని	5000/-	250/-
2.	పల్లె వీధిలో ప్రస్తుత కక్కసు ప్రక్కన పబ్లిక్ కక్కసు నిర్మాణపు పని	5000/-	250/-
3.	కొండిదాయలవారి వీధిలో పబ్లికు కక్కసు నిర్మాణపు పని	5000/-	250/-
4.	మాసాపేట పబ్లికు కక్కసు నిర్మాణపు పని	5000/-	250/-
5.	క్రైవల్యావధివద్ద పబ్లికుకక్కసు నిర్మాణపుపని	5000/-	250/-
6.	కాకలిపేట యందు పబ్లికు కక్కసు నిర్మాణపు పని	5000/-	250/-
7.	పాత పారాయి గిడ్డంగి వీధిలో పబ్లికుకక్కసు నిర్మాణపు పని	5000/-	250/-
8.	తోలిమిట్టయందు పబ్లికుకక్కసు నిర్మాణపుపని	5000/-	250/-
9.	శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయమునకు పోవు దారిలో పబ్లికు కక్కసు రిపేరు పని	2830/-	142/-
10.	మాసాపేటలో గొను బాషా యింటివద్దనున్న పబ్లికు దానికి కాలువ నిర్మాణపు పని	3500/-	175/-
11.	కట్టెలు వీధిలో తారురోడ్డు వేయు పని	8200/-	410/-
12.	ధర్మాపురము రేడియో రూము నిర్మాణపుపని	8500/-	425/-
13.	శ్రీ అంజనేయస్వామి గుడి వీధి తారురోడ్డు వేయు పని	10000/-	500/-
14.	పంచాయతీ బస్సుస్టాండునుండి శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయము వరకు రోడ్డు రిపేరులు పని.	10000/-	500/-
15.	కోవేట R&B రోడ్డునుండి కోవేటనెరకు తారు రోడ్డు వేయుట	10000/-	500/-
16.	కోవేటలో తారు రోడ్డు యిసుక కోర్చుపని	2000/-	200/-
17.	దక్షిణపువీధిలో తారురోడ్డు వేయుట మరియు అభివృద్ధి పని	8000/-	400/-
18.	తూర్పు వీధిలో తారురోడ్ వేయుపని	10000/-	500/-
19.	తూర్పు వీధిలో తారురోడ్డు అభివృద్ధి పని	7500/-	375/-
20.	ఉత్తరపు వీధిలో తారురోడ్డు మరియు అభివృద్ధి పని	8500/-	425/-
21.	పంచాయితీ కార్యాలయము అభివృద్ధి పని	10000/-	500/-
22.	పంచాయతీ పబ్లికు దావులకు ఇరువది సైకిలు హబ్బు ఇనుప గింకలు పట్టయిచేసి బిగింపుట	1750/-	88/-
	— అవసర వస్తువుల సప్లయిచేయుట —		
1.	1982-83 సంవత్సరమునకు ఎద్దులకుఎండుగడ్డి సప్లయిచేయుట		50/-
2.	1982-83 సంవత్సరమునకు ఎద్దులకు నున్న తవుడు వేరుశెనగపిండి సప్లయిచేయుట		50/-
3.	1982-83 సంవత్సరమునకు పాడి నున్నము సప్లయిచేయుట		25/-
4.	1982-83 సంవత్సరమునకు స్వేషనరీ సామాన్లు సప్లయిచేయుట		50/-
5.	1982-83 సంవత్సరమునకు ఇక్కిట్లు, పారలు, పారలు, తట్టలు, వీపుర్లు సప్లయిచేయుట		25/-
6.	1982-83 సంవత్సరమునకు బండ్లకు టాల్ బేరింగులు ట్యూబులు సప్లయిచేయుట		25/-
7.	1982-83 సంవత్సరమునకు ఫినాయిలు, బ్లీచింగు పౌడరు సప్లయిచేయుట		25/-
8.	వీధి దీపములకు బ్రూక్ బల్బులు, ట్యూబులు, వాలుకు క్లార్లు సప్లయిచేయుట Crompton Greaves లేక Crompton కంపెనీ తయారుచేయు వస్తువులు సప్లయిచేయవలెను. క్రాంప్టన్‌కంపెనీవారి అనుమతిపొందిన వ్యాపారస్తులు మాత్రమే బిందరు దాఖలుచేయువలెను. బిందరు రేట్లు వెంకటగిరి పోర్సియాయ్యటకు చేయవలసినది.		50/-
9.	1982-83 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి కాల రక్షలు సప్లయిచేయుట		25/-
10.	1982-83 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి ప్రతినెల కొబ్బరినూనె పోపులు సప్లయిచేయుట		50/-
11.	పంచాయితీకి పనికొనిమిది R. C. C, వెత్రకుండీలు సప్లయి చేయుట (పైజా 3'-0 ఎత్తు 3'-0 Dia. కలవి)		50/-
12.	పంచాయితీకి ఒక ట్రాక్టరు సప్లయిచేయుట		200/-
13.	పంచాయితీ పరియాలోని పబ్లికు దావులకు మరుగు దొడ్లకు నెంబర్లు వేయుట		10/-
14.	(Siron) 5HP మోటారుగల పైపునుసప్లయిచేసి 35'-00 ఎత్తు ఇనుప యాంగిల్సుతో స్టాండు నిర్మించి స్థాపనచేయుట		100/-

వి. వి. రమణయ్య, కార్యనిర్వాహకాధికారి.

మంచి పొలం

నెల్లూరుకు దగ్గర్లో పెన్నా డెల్టా క్రింద వ్యవసాయ క్షేత్రం (60య. మాగాణి-35య. మెట్ట) అమ్మకమునకున్నది. కావలసిన వారు సంప్రదించండి.

బాక్స్ నంబర్ 294

జమీన్ రైతు-నెల్లూరు.

మద్రాసు 3వ అసిస్టెంట్ సిటీ సివిల్ కోర్టులో

ఓ. ఎస్. నెం. 9623/1981

మొగిలి శ్రీనివాసులు & కో. వారితరపున పార్టనర్ ఎం. శ్రీనివాసులుశెట్టి —వాది

ఉల్లిపాయల రామయ్య మరి ఇద్దరు —ప్రతివాదులు

ఉల్లిపాయల సుబ్బరామయ్య, కాపులూరు గ్రామం, & పోస్టు, నాయుడు పేట తాలూకా, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నంబరున వాది మీమీద తనకు రావలసిన బాకీ రూ. 4,383/-మరియు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా వేసి వందున, మీకు నోటీసు నిమిత్తం పై కోర్టువారు 24-6-82 తేదికి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో స్వయంగాగాని, వకీలుద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెల్పుకొనవలసింది. లేని యెడల మీపరోక్షమునందు తీర్మానించ బడును.

—టి. విశ్వనాథరావు

వాదితరపు వకీలు

కొట్లు బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు సుబేదారుపేటలోని బృందావనం పెట్రోలు బంకు ప్రక్కన "క్యాథలిక్ సిరియన్ బ్యాంకు" విజయలక్ష్మి షాపింగ్ కాంప్లెక్స్‌లో వున్న కొట్లు బాడుగకు యివ్వబడును. ముఖ్యముగా గుడ్డలు కట్‌పీసులు, ఫ్యాన్సీ, రంగులు, మందులు గోల్డు కవరింగ్ ఆభరణములు, స్టెయిన్‌లెస్ స్టీలు, ఎలక్ట్రికల్ మరియు ప్రొవిజన్ వ్యాపారస్థులకు మంచి అవకాశం కలదు.

— వివరములకు —

కె. శౌరిరాజన్

డివిజనల్ ఆఫీసర్- ఫోన్సు, నెల్లూరు.

ఫోను ఆఫీసు 3400 ఇల్లు 3499

మద్రాసు 3వ అసిస్టెంట్ సిటీ సివిల్ కోర్టులో

ఓ. ఎస్. నెం. 9395/1981

మొగిలి శ్రీనివాసులు & కో. వారితరపున పార్టనర్ ఎం. శ్రీనివాసులుశెట్టి —వాది

కె. నారాయణన్ మరి ఒకరు —ప్రతివాదులు

కె. నారాయణన్, మన్నార్ పోలూరు గ్రామం మరియు పోస్టు, సూళ్ళూరుపేట తాలూకా, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నంబరున వాది మీమీద తనకు రావలసిన బాకీ రూ. 1966/- మరియు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా వేసి వందున మీకు నోటీసు నిమిత్తం పైకోర్టువారు 17-6-82 తేదికి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో స్వయంగాగాని, వకీలు ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెల్పుకొనవలసింది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—టి. విశ్వనాథరావు

వాదితరపు వకీలు

శివారెడ్డి పద్యాలు

తెలుగుదేశం

పులకరించెనొడలు తెలుగుదేశంపార్టి
అన్నమాత్ర. పేరువిన్న మాత్ర
ఎన్నికల్లో ఫలితమేమైనగావచ్చు
కైవనిర్ణయమ్ము దానదేంటి?

ఎంతోమంచివారు ఎన్టిరామారావు
ప్రాకులాడబోడు పదవికొరకు,
ఎవరో రెచ్చగొట్టి ఎగదోలసాగారు
పిర్రగిల్లినారు. గొర్రెదాటు!

పరిపాలకులెవరైనా
పొరపాటులు దొర్లకుండ పోనేపోవు
దొర నందమూరు! అంతటి
పరిశుద్ధులులేరు, తమితో పన్లాపోరూ!

దుయ్యబట్టవచ్చు దుమ్మెత్తిపొయ్యొచ్చు
తప్పుగాదు దాన్ని తరవరాదు,
యిప్పుడల్లగాదు యింకెంతోలైె ముంది
ఎన్నికలకు పెడితె, సున్నబడితె?

పరదమీదదప్ప ప్రత్యక్షముగ నిన్ను
యింతవరకుజూళ్ళ యీ కబోది
పక్షి. ఎన్నికల్లో ప్రతిపోటదర్శిస్త
కన్నుగవకు విఫెకిన్నరిస్త!

వక్కమాటజెపత వలవక్షమనుకోకు
ఎన్టిరామరావు! ఏమిటంటె
ఇందిరమ్మ గాలిరంధి యెక్కడబట్ట,
యీకపోని ఓట్లు యిస్తైయాని!

కూలివాలిల్లెల్ల కోటీశ్వరులజేస్త?
కొలివినోరికెల్ల కొలువులిస్త?
కవికి వాకుజేస్త కనకాభిషేకాలు?
అయితె నీకెటటు అర్థరాజ్యమ్?

జనవాహిని

చెల్లి! జనవాహిని! వ
ర్థిల్లుము నూరేళ్ళపాటు తెలుగుప్రజలలో
అల్లారు ముద్దుబిడ్డగ
వెల్లివిరియ నీదు ప్రగతి విసువీధులకూ!

రాజకీయ క్రొత్తరాజ్యాన్ని స్థాపించి
కలువపండిరేసి హాసికి
ప్రజల మెప్పువడసి పదికాలములపాటు
హిగదిప్ప నీకు సేగిలేదు!

పెరిగిపోతవుంది పేదల జనసంఖ్య
ఘొదిగిపోతవుంది ఏమిసుఖము
పాలకులకు వసుగు పాపంల పుణ్యంల
పెట్టుబడికి వడ్డిగట్టడంల!

నిజముప్రాస్తె నెంబ్బె నిష్ఠూరమొస్తుంది.
వున్నమాటజెపితె వులుకుంటాస్తే
తగిలితగలకుండ తప్పించుకోవాలి
పత్రికోరు, పెద్దప్రాజ్ఞమదిర!

వడుముగట్టినాడు నలుబోలు, వెంకన్న
ముందుకురికినాడు. ముష్టి వార
పత్రికెంత త్వరలో పైకొచ్చితీరద్ది
కొద్దిలోనె తోకపెద్దదాద్ది!

శివారెడ్డి పద్యాలు

అడగవోద్దిపాపం అద్దాల అపూల
పుస్తకాలు నాదె వేస్తుఖర్చు,
వున్నమటుకునాకి, వుంటె లేదంటాను
ప్రాకులాడుతాన పైనకొరకు?

ఇంగ్లీషు వీక్లీలు

అప్పుడేటుహ్యావణ అత్యద్భుతంగుంది
గొప్పసినుయువత తప్పకుండ
చూడదగినదృశ్యం స్యూక్సగోడలపైన
వాలుపోస్టు? కవిని వయసుకొచ్చ!

తాలుతరక

(4 పేజీ తరువాయి)

అవుతుంది. నత్రజని ఎక్కువ అయితే కంకులసంఖ్యకూడా ఎక్కువగా పెరుగుతుంది, మొక్కలచే తయారుచేయబడే పిండిపదార్థం తక్కువగా అవుతుంది. అధికంగా ఉత్పత్తి అయ్యే కంకులలోని గింజలకు కావలసిన పిండిపదార్థాన్ని ఆకులు అందించలేకపోవడంవల్ల ఎక్కువ గింజలు అభివృద్ధిచెందక తాలుగా వుండిపోతాయి, అందువల్ల నత్రజనిని మోతాదుకు మించి వేయకూడదు.

1980 డిసెంబరులో గోదావరిజిల్లాలలో హెచ్చ వరివంగడాలలో తాలుగింజలు ఎక్కువగావుండడం (50 శాతం అంతకుమించి) గమనించబడింది. దీనికి ముఖ్యకారణం అక్కడి రైతులు నత్రజని ఎరువును ఎక్కువగా వాడడం; ఆ వంగడాలు పూతబట్టేదశలో అతితక్కువ ఉష్ణోగ్రత వుండడం (13 c) అనువుగాని తక్కువ ఉష్ణోగ్రతలలో కంకులు పెరుగుదల, గింజల అభివృద్ధి క్షీణించి తాలుగామిగిలిపోయాయి.

రైతులకు సూచనలు

అందుచేత తాలుగింజల శాతం తగ్గించడానికి రైతులు ఈ క్రింది సూచనలు పాటించాలి.

1) హెచ్చు వంగడాలు, స్వల్పకాలిక రకాలు ఉపయోగించాలి.

2) ఖరీఫ్ లో నాగుచేసేటప్పుడు సాధ్యమైనంతవరకు త్వరగా నాట్లు ముగించి పైరు పూతకువచ్చే దశలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వుండేటట్లుగా చూడాలి. ఇది అనుభవం మీద రైతులే గమనించి తీసుకోవలసిన జాగ్రత్త.

3) నత్రజని సిఫార్సుచేసిన మోతాదుకన్నా ఎక్కువ వేయకూడదు, ఆ విధంగా వేస్తే పంట దిగుబడులు పెరగకపోగా తాలు గింజల శాతం అధికమవుతుంది. వీటన్నిటినిమించి పురుగులు, తెగుళ్ళవల్ల కంకిదెబ్బతిని తాలుఅవకుండా సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి.

గోరంతదీపం

(3 వ పేజీ తరువాయి)

దాయం 'కూచిపూడి'ని గౌరి శ్రద్ధాసక్తులతో అభ్యసించింది. దేశదేశాలలో కూచిపూడి నృత్యానికి గుర్తింపు గౌరవంతెచ్చిన కళాప్రపూర్ణుడు, కూచిపూడి నాట్యాచారుడు శ్రీ కోరాడ నరసింహారావు వద్ద 1973 నుండి ఆరు సంవత్సరాలు ఆమె శిక్షణ పొందింది.

బాలగోపాల తరంగం, మండూకశబ్దం, దశావతారాలు, తిల్లానా, జతిస్వరం -ఇవన్నీ కుమారి గౌరి చక్కగా అభినయించే నృత్యాలలో కొన్ని, ముఖ్యంగా భామాకలాపం, రంగపూజ, బాలగోపాలతరంగాల్లో ఆమె ప్రతిభాలను ప్రదర్శిస్తుంది. భామాకలాపంలో సత్యభామ విరహం, కలహం, ప్రణయం, అతిశయం గౌరి ప్రదర్శిస్తుంటే చూచి తీరాలి! ఏలూరులో రాష్ట్రస్థాయిలో జరిగిన కూచిపూడి నృత్యోత్సవాలలో కుమారి గౌరి ప్రథమ బహుమతినందుకొన్నది.

అనాటినుండి ఆమె ఎన్ని నాట్యప్రదర్శనలిచ్చిందో లెక్కలేదు. ఆంధ్రదేశంలోని దాదాపు అన్ని ముఖ్యకేంద్రాల్లోనూ ఆమె నృత్యప్రదర్శనలిచ్చి, ప్రశంసలందుకొన్నది. ఇవన్నీ ఒకఎత్తు, విశ్రుతి లో కూచిపూడిలో జరిగిన సిద్ధేంద్రయోగి జయంతి ఉత్సవాలలో ఆమె, తన గురువు కోరాడ నరసింహారావుతో కలిసి యిచ్చిన ప్రదర్శన ఒక్కటే ఒకెత్తు. కూచిపూడి నాట్యసంప్రదాయానికి పుట్టినింట ఆమె ప్రశంసలందుకోగల్గింది.

కుమారి గౌరికి నాట్యంమీద శ్రద్ధ, శక్తి వున్నాయి; రంగస్థలంమీద గుర్తింపు పొందా లనే పట్టుదలవుంది. ఆమె యింకా దీక్షతో కృషిచేస్తే, మంచి భవిష్యత్తుంటుంది.

అంటార్కిటిక్

(3 వ పేజీ తరువాయి)

మా భాగీదనుకున్నారా?' అని ప్రశ్నించారు. అందుకొకటే జవాబు: రండి, అందరికి స్వాగతం, కలిసి పరిశోధింతాం. ప్రపంచపు సంపదను వృద్ధిచేదాం.

తొమ్మిదిమంది అక్కడకువెళ్ళిన మనవారు. వారిలో నాయకుడు యస్. జడ్. కాసిమ్. ఈ దళం గోవాలో బయలుదేరి మారిషియస్ చేరింది.

మారిషియస్ (Mauritius) నుంచి దక్షిణధృవ ప్రాంతాన దిగువరోటికి ఈ దళం వెళ్ళింది.

దారిలో 40-50 lat. ప్రాంతంలో గమనం అతికష్టం. ఎత్తికుదేస్తున్నంటే, పడ్డుకుని ప్రయాణం చేయవలసివచ్చింది. ఆ ప్రాంతానవున్న జలాలను రోరింగ్ ఫార్టీస్- ప్యూరియస్ ఫిఫ్టీస్ (Roaring Forties - Furious Fifties) అంటారు. అవిదాటివెళ్ళి మనవారు భద్రంగా చేరినారు.

జనవరి తొమ్మిది ఉదయించకముందే వారక్కడ వుండినారు. పదిరోజుల ప్రయాణం. సైంటిఫిక్ పరిజ్ఞానంలో, చలికి-మంచుకు ఆగే దుస్తులతో, మంచుగడ్డలమీద హాయిగా శయనించడానికి అనువైన సూట్లలో, శరీరాన్ని కప్పే సంచులతో తయారై మనవారు అక్కడకు వెళ్ళినారు.

అక్కడి విశేషాలను రికార్డుచేసే గంగోత్రిని అక్కడనే వదలివచ్చినారు. వచ్చేసంవత్సరం దానినిమార్చి మరొక సాధనాన్ని అమరుస్తారు.

తమురాక స్మారకార్థం అక్కడ ఒక రాతిఫలకం దక్షిణ గంగోత్రి అని చెక్కి వచ్చినారు.

వారి ప్రయాణము, పనిచేసినతీరును, సైంటిఫిక్ ప్రజ్ఞను వర్ణించడానికి అలవికాదు. వారుఎన్నోసంగతులు కనిపెట్టారు. అవి ముమ్ముందు శోధనకు పనికివస్తవి. తుపానులు, కంపాలు అనేకరకాలైనవి ఏర్పడేకారణాలు తెలుస్తవి. ముందుగా తెలుసుకునే వీలున్నది.

ఇక అక్కడి సంపద, లెక్కకు మిక్కిలివస్తుంది. అమోఘమైనది, అనన్యసామాన్యమైనది. వేసవిలో అక్కడఅంతా పగలే. చలిదేశాల్లో, శీతలప్రాంతాల్లో వున్నవారికి చాలాఆనందంగా వుంటుంది.

పంచాంగం

ముహూర్తములు

ఏప్రెల్ 18 వ తేది విదియ సుముహూర్తము.

అక్షయ తృతీయ

ఏప్రెల్ 27 వ తేది సాయంత్రము 6-30 గంటలవరకు వుండును.

ఏప్రెల్ తిథులు

17 శని నవమి తె. 4-48 గం. ఏ.
18 ఆది దశమి పూర్తి.
19 సోమ ఏకాదశి పూర్తి.
20 మంగళ ద్వాదశి పూర్తి.
21 బుధ త్రయోదశి తె. 5-15 గం.వ.
22 గురు చతుర్దశి తె. 4-04 గం. వ.
23 శుక్ర అమావాస్య రా. 2-29 గం.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

కావలెను

మా కాన్వెంటులో పనిచేయుటకు B.Ed., సెకండరీగ్రేడు, పి. టి., హిందీ, సంగీతం మరియు నృత్యం పాసయిన టీచర్లు కావలెను. ...

Phone : 5569

శ్రీ సర్వోదయా కాన్వెంటు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి పొందిన సంస్థ)


బ్రాంచి, నెల్లూరు-524001

ఇస్కపాలెం గ్రామపంచాయతి టెండరు నోటీసు

ఇందుకూరుపేట తాలూకా ఇస్కపాలెం గ్రామ పంచాయతీకి హెచ్. యం. టి., రేపాక్షి, క్రాంప్టన్, వెస్టన్ 40 w. ట్యూబులైట్లు వగైరాలు తే 31-3-83 ది వరకు దఫాలవారీగా సరఫరాచేయుటకు రు 25 లు ధరావత్తు చెల్లించిన ఎలక్ట్రికల్ డీలర్ల (Authorised) నుండి 26-4-82 తేది మధ్యాహ్నము 2 గంటలలోగా సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. వచ్చిన టెండర్లు టెండరుదార్ల సమక్షమున అదే రోజు సాయంత్రం 5 గంటలకు తెరువబడును.

ఈదూరి గోవిందయ్య

సర్పంచ్



బి. టెక్ ఎంట్రెన్స్

క్లాసులు 21-4-82 నుంచి

Join early for intensive coaching !

శ్రీ వాణీ ట్యుటోరియల్

కాలేజి, 21-46 బాలాజీనగర్ - నెల్లూరు-2.

ప్రిన్సిపాల్ : D. V. రావు, M. A. M. Sc.

జయప్రద 'పెళ్లి' మళ్లీ రచ్చకెక్కింది!

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని మెర్గవారిపాలెం గ్రామవాసి విజ్జరపు రామకృష్ణగౌడ్ - 28 సంవత్సరాల ఈ యువకుడు ఎం.ఎస్.సి. పాసయ్యాడు.

ఈ యువకుడు క్రిందటి సంవత్సరం మద్రాసు హైకోర్టులో ఒక హేబియస్ కార్పస్ పిటిషన్ పెట్టుకున్నాడు. ఆ పిటిషన్‌లో ఆయన యిచ్చిన వివరాలు యివి-

"సినిమానటిజయప్రద, నేనూ కార్యా భర్తలుగా దాంపత్యజీవితాన్ని గడిపామని తే 1-5-81 దీన జయప్రదతండ్రి శ్రీరాములు, సహోదరుడు రాజా యి. తనసుంచిజయప్రదను బలవంతంగాఎత్తుకొ హోయి, వారింట్లోనిర్బంధంలో ఉంచారని. కాబట్టి జయప్రదను హైకోర్టులో హాజరు పరచి,తనకు అప్పగించాలని' కోర్టులో విన్నవించుకున్నాడు.

దీనిని నటిజయప్రదతరపున లాయరు వి. వీరరాఘవ ఈవిధంగా సమాధానమిచ్చారు.

"రామకృష్ణగౌడ్‌కు జయప్రదకు ఎలాంటి సంబంధం లేదు. అన్యాయంగా క్లాక్ మెయిల్ చేసిడబ్బుగుంజడానికే ఈవిధమైన ప్రచారాన్ని చేస్తున్నారు" అని ఆయన అన్నాడు.

ఈ కేసును న్యాయాధిపతులు నటరాజా, మహేశ్వరరావులు విచారించి కేసును త్రోసిపుచ్చారు. వారి తీర్పు ఇలా వుంది.

"జయప్రద స్వతంత్రంగా, యదేచ్ఛగా సినిమాల్లో నటిస్తూనేవుంది. జయప్రద, ఆమెతండ్రి, సహోదరుడు కూడా రామకృష్ణ వాదాన్ని ఖండించారు. కాబట్టి జయప్రదను హైకోర్టులో హాజరుపరచవలసిన అవసరంలేదు" అన్నారు.

మద్రాసు హైకోర్టు ఈ తీర్పువిచ్చిన తర్వాత రామకృష్ణగౌడ్ తెనాలిలోని సబార్డినేట్ జడ్జి కోర్టులో మళ్ళీ కేసు వేశాడు. ఆయన అక్కడ దాఖలుచేసిన అర్జీలోని అంశాలివి. "నేను సినిమానటి జయప్రదను. 1981 మార్చి 15 న మద్రాసు మాంబళంలోని శివాలయంలో హిందూ ధర్మప్రకారం వివాహమాడాను. 1981జూన్‌వరకూ మద్రాసులో మేమిద్దరం దాంపత్యజీవితాన్నిగడిపాం.ఆతర్వాత మేమిద్దరం రేపల్లెవేరాం. అక్కడ ఒక నెల రోజులు మేమిద్దరం అనందంగాజీవితాన్ని గడిపాం. ఆతర్వాత అమె తనతల్లిదండ్రులనుచూసివస్తాననిచెప్పి మద్రాసువెళ్ళింది.

"జయప్రద చెప్పిన మాటప్రకారం మద్రాసునుంచి నాదగ్గరకురాలేదు. నాతో సంసారం చేయవలసిందిగా జయప్రదకు ఎన్నో ఉత్తరాలు రాశాను. ఆ మరికలు లేకుండా సుఖంగా సంసారం చేద్దామని ఎన్నివుత్తరాలు రాసినా పట్టించుకోలేదు, నాదగ్గరకు రాలేదు. తే17-9-81 ది., తే 29-10-81 ది నేను రిజిస్టర్డు ఉత్తరాలద్వారా కూడా జయప్రదకు నోటీసులిచ్చాను. ఆ నోటీసుల్లోకూడా నాతోకలిసి సుఖమయ జీవి

—కొరకు 10 ఏ పేజీలో

'సప్తపది' కి జాతీయ బహుమతి

గౌతమ్‌ఘోష్ దర్శకత్వం వహించిన బెంగాలీచిత్రం 'దాఖల్' ఉత్తమచిత్రంగా 29 వ జాతీయ చలనచిత్ర బహుమతికి ఎన్నికైంది. ద్వితీయ చిత్రంగా అరవిందన్ దర్శకత్వం వహించిన 'పొక్కువియల్' మళయాళచిత్రం ఎన్నికయింది. 'ఉమ్మల్ బాబు' చిత్రంలో నటించిన రేవతి ఉత్తమనటి బహుమతిని పొందింది.

"తన్నీర్ తన్నీర్" తమిళ చిత్రం ప్లాటినమ్ ప్లే రచనకు బహుమతి లభించింది. ఈ చిత్రానికి ప్లాటినమ్ ప్లే, దర్శకత్వం కె. బాలచందర్ నిర్వహించారు. ఉత్తమ ప్రాంతీయచిత్రంగాకూడా ఈ చిత్రం ఎన్నికైంది. ఈ చిత్రాన్ని ఎలా సెన్సారు చేశారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. జి. ఆర్, కేంద్ర సమాచారశాఖ మంత్రి వసంత్‌సాథేను ఒక సమావేశంలో ప్రశ్నించిన విషయం పాఠకులకు గుర్తుండవచ్చు.

హిందీ చిత్రం '36 చౌరంఘిలేన్' కు దర్శకత్వం వహించిన అపర్ణాసేనకు ఉత్తమదర్శక బహుమతి లభించింది. ఈ చిత్రం కెమెరామెన్ అశోక్‌మెహతాకు

—కొరవ 10వ పేజీలో

కొలను
బ్రహ్మానందరావు

మల్లెపందిరి బాగుంది

పరిమళం మల్లెల లక్షణం: స్వచ్ఛత, పల్లదనాలకు అవి చిహ్నం. ఈ మూడింటినీ రంగరించి రవయిత జంధ్యాల ఒక వక్కటి 'మల్లెపందిరి' కట్టాడు.

వెంకట్రావు ఒక మధ్య తరగతి యువకుడు, అమాయకత్వం. వేలతనం మూర్తీభవించిన వ్యక్తి. 35 ఏళ్ళయినా పెళ్లికాని అభాగ్యుడు. ఆది తన వేతకాని తనంగా భావించి కుమిలిపోయే అమాయకుడు. ఒక 'ప్రేమగురువు' తలపవల్ల అతనికి పెళ్ళయినా, అమరు నటినాడే ఉద్యోగం ఊడ్తుంది. ఇన్ను జరగక భార్య ఉద్యోగం వెతుక్కుంటే, ఇంట్లో వున్న వెంకట్రావు ఇరుగు పొరుగుల అవసరాలకు గురౌతాడు. చిన్ననాటి నుంచి మరుగున బడిపోయివుండిన పురుషాహంకారం ఒక్కసారిగా అతనిలో పెల్లుబుకుతుంది చివరకు కాపురంలో కలతలు.

ప్రసాద్

కథ్లోలం. ఎత్తడాలు.... కడకు తిరిగి కలయిక. ఇదీ కథ.

కథ పాతదే. కొత్తసీసాలో పాతసారా పోసిన అందమైన బేబిల్‌తో, ఆకర్షణీయంగా చేయడంలో జంధ్యాల ప్రతిభ ప్రస్ఫుటించిందీ చిత్రంలో!

—కొరవ 11 ఏ పేజీలో

ప్రశ్నలు- జవాబులు

జి. వి. కృష్ణారెడ్డి, కె.సి.ఎన్.గుంటూరు

పాత 'సంసారం' లో నాగేశ్వరరావు సరసన నటించిన పుష్పలత, 'ప్రేమాభిషేకం' లో నాగేశ్వరరావు తల్లిగా నటించిన పుష్పలత ఒకరేనా?

• 'సంసారం' చిత్రంలో నటించిన పుష్పలత నటజీవితం ఆ చిత్రంతోనే ముగిసింది. 'ప్రేమాభిషేకం' లో నటించిన పుష్పలత తమిళనటి.

విమర్శి అల్లూరు

ప్రశ్నలు

ఈ క్రింది చిరునామాకు పంపండి—

Kolanu Bramhananda Rao
20, Doraiswami Gramani Street,
MADRAS - 600026

(i) 'కొండవీటిసింహం' శతదినోత్సవ సభలో అక్కినేని ప్రసంగించడానికి లేవగానే ఎన్. టి. ఆర్. అభిమానులు గలభా చేసి, అవమానించారు. ఇంతకంటే అసహ్యం, అనుచితం వేరేవుంటుందా! ఈ దురభిమానం చూస్తుంటే మనం ఎక్కడికి పోతున్నామా అనిపించడం లేదూ? దీనిమీద మీ అభిప్రాయం?

• మీరే. అడిగారుకదా 'మనమెక్కడికి పోతున్నాం' అని! దీన్ని గురించినా అభిప్రాయంకూడా అదే!

(ii) 'మరోమలుపు' దర్శకుడు చిలకలపూడి సత్యనారాయణ అడ్రసు చెప్తారా?

—కొరవ 11వ పేజీలో

కావలెను


Canal EXCAVATION మరియు Lining లో పేరు కలిగిన Contractors వద్ద మరియు Civil Construction company లలో Managers గా లేదా Site incharge గా పనిచేసిన అనుభవజ్ఞులైన వ్యక్తులు Salary cum partnership పద్ధతిన పనివేయుటకు కావలెను. వివరములతో ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.

COROMONDEL MARKETING AGENCIES
(Pvt) LIMITED
Ashok Market - Feel Khana
Hyderabed - Phone 43040

ఫోన్ : 5189

సైతు సోదరులకు, పారిశ్రామికులకు

అపూర్వ అవకాశము



నమ్మకమైనవి మన్నికగలవని అన్నిచోట్ల ముజువుకాబడిన

'సుగుణ'

మోటార్లు, మోనోబ్లాకులనే ఎన్నుకోండి,
పుష్కలమైన పంటలు పండించండి.

3 హెచ్. పి. నుండి 20 హెచ్. పి. వరకు
రెడీ స్టాకు లభించగలదు.

సింగిల్ ఫేస్ మోటార్లు, పిస్టను పంపులుకూడా లభించగలవు.

M/s. మూర్తి ఇంజనీరింగ్ కంపెని
16/592/1 నుబేదారుపేట రోడ్డు
నెల్లూరు-524 001.

It's 100% safe
The New
Prestige
The pressure cooker with a unique Gasket Release System.
A Product

న్యూ మోడల్
ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్లు

నెలవారీవాయిదాలపై
బాబు ఎలక్ట్రానిక్స్
కావలీధి, నెల్లూరు
ఫోన్ : 4312

PHONE : 4670 to 4679

హోటల్ సింహాపురి

హై క్లాస్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్
రైల్వేస్టేషన్‌రోడ్ - నెల్లూరు.

నూతన భోజన వసతి గృహము అత్యున్నత సౌకర్యములతో అనుభవజ్ఞులైన పనివారలతో నలభీమపాకాన్ని మరపించే రుచి, శుచి కలిగిన శాకాహార వంటకాలతో మీ అందరికి తృప్తి కలిగించటానికి అందరికి స్వాగతం పలుకుతూంది హోటల్ సింహాపురి.

సింహాపురీయులకు శుభవార్త

వేసవికాలములో పగలంతాఅలసి సొలసిన మీకు చక్కనిచల్లని సాయంకాలము హాయిని కలిగించే సింహాపురి ఉద్యానవనములో స్పెషల్ వెజిటేరియన్ డిషెస్‌లతో మనస్సును అనంద పరచేందుకు మీసులకు విందుజేయు మ్యూజిక్‌తో సాయంకాలము 5గం. నుండి రాత్రి10గం॥ వరకు క్విక్ సర్వీసులతో మరియు కార్ సర్వీసులతో డిన్నర్లుకు టీ పార్టీలకు అందరికి అందుబాటులో అటు రైల్వేస్టేషన్‌కు యిటు బస్టాండ్‌కు అతి దగ్గరలోవున్న సింహాపురి లాడ్జి సుస్వాగతం పలుకుతూంది. తప్పక విచ్చేయవలసినదిగా కోరుతున్నాము.

-నూతన మేనేజ్‌మెంటు.

నెల్లూరు డి॥ మున్సిఫ్ కోర్టులో
O. S. No. 1167/81

Canara Bank Nellore represented by its Manager. —వాది

1. కటారు సుందరరామయ్య వగైరాలు —ప్రతివాదులు

1. కటారు సుందరరామయ్యగారికి (తండ్రి రామచంద్రయ్య) వర్తకం, నెల్లూరు టౌను.

యీ పెంబర్లు వాది మీ వగయిరాల మీద దావా చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం తే 28-4-82 దీకి వాయిదా వేయబడివున్నది. సదరు వాయిదా పై మీకు గల అభ్యంతరములు వాయిదా రోజు పగలు 10-30 గం॥ కోర్టుకు హాజరయి తెలుపుకొనేది. లేని ఎడల మీ పరోక్షంగా కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—పి. శేషాచలం, వాది తరపు అడ్వకేటు.

In the Court of the Dist. Munsif, Nellore
O. P. 20/82

G. J. Rathnam -Petitioner
Jessie. Marina -Respondent

The above petitioner has applied for the issue of a succession certificate for the recovery of Rs. 10,000/- from the A P S R T C Nellore Depot due to his son late J. D. Rathnaraju and the matter is posted for notice on 1-5-'82. Objectors may appear in person that day at 10-30 a. m. in the above court and contest the matter Else, the matter will be decided ex-parte.

A. Suryanarayanaiah,
Advocate for petitioner.

In the Court of the Principal District Munsif Nandyal
O. S. No. 559/81

D. Ranganna -Plaintiff

1. Messers Garuda Chit and Trading Company Private Ltd., registered office, Soona Estate, 86 Hillroad, Bandra, Bombay-400 040.
2. Messers. Garuda Chit & Trading Company Private Ltd., & Central Office, post Box No. 4904, Garuda Buildings, 46 Cathedral road, Private Madras-600 081.
3. Manager, M/s. Garuda Chit & Trading Company Ltd., Nandyal.

-Defendants.

Suit Summons to the 2nd Defendant.

The Plaintiff has filed a suit against you for recovery of Rs. 3,380/- and the same will be called on 1-5-82 at 11 A. M. for your appearance. If you fail to appear in person or through an advocate on that day before the afore-mentioned court, the matter will be decided exparte.

—B. A. Sreenivasulu
Advocate for Plaintiff.

గూడూరు సబార్డినేటుజడ్జి కోర్టులో
I. A. No. 68/1982
O. S. No. 13/1982

1. పేరెడ్డి కృష్ణారెడ్డి 2. కె. మహాదేవయ్య 3. వేముంబాక రామచంద్రారెడ్డి For themselves and as representatives of ayacutdars of Vinnamala Village tank, Naidupet Taluk —వాదు

Vs

The State of Andhrapradesh represented by the District Collector, Nellore —ప్రతివాది

C.P.C. ఆర్డరు 1 రూలు క్రింద నోటీసు

ఈ పెంబరువాద్లు విన్నమాల గ్రామ చెరువు ఆయకట్టు మాగాణి భూములను మెట్టభూములుగా మార్పుటకు declaration కున్నూ సదరు ఆయకట్టు భూములపై మాగాణి శిస్తుగాని అదనపుమాగాణి శిస్తుగాని ప్రతివాది వసూలు చేయకుండా Permanent Injunction యివ్వమని కోరుచూ విన్నమాల గ్రామచెరువు ఆయకట్టుదారులందరి తరఫున Representative capacity లో యీదావా దాఖలు చేసియున్నందున యిందుకు యెవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల తే 24-4-1982 ది పగలు 11 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొనవచ్చును. లేనియెడల యీవిషయము పరోక్షములో తీర్మానించబడును.

—పి. ప్రభాకరశాస్త్రి, వాదుల అడ్వకేటు.

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
O. S. No. 649/81

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరు టౌను —వాది

తిరుపతి రామయ్య వగైరా —ప్రతివాదులు

1 & 2 ప్రతివాదులకు నోటీసు

1. తిరుపతి రామయ్య S/o. వెంకయ్య
2. ఉపాకుల పోలయ్య S/o. సుబ్బయ్య గిరిజా కాలనీ చంద్రమౌళి నగర్, నెల్లూరు.

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా పై పెంబరు వాదికి రావలసిన బాకీమొత్తము రూ. 1,653-56 పైసలు రాబట్టుకొనే నిమిత్తం మీ మీద దావా చేసియున్నారు. సదరుదావా నోటీసు నిమిత్తమై 27-4-82 తేదీకి వాయిదా వేయబడి వున్నది. సదరు 27-4-82 తేదీన మీరు పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై అభ్యంతరాలు ఉన్నయెడల స్వయముగా గాని, వకీలు ద్వారాగాని తెలుపుకొనవచ్చును. లేనియెడల సదరు కేసు మీ పరోక్షముగ తీర్మానించబడును.

యం. గోపాలాచారి
వాది అడ్వకేటు

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
I. A. 1988/81
O. S. 1565/81

1. కొన్నంగడ్డ బుజ్జమ్మ వగైరాలు —పిటిషనర్లు
గుమ్మడేల వెంకటేశ్వర్లు —రెస్పాండెంటు

—జనరల్ నోటీసు—

యీ పెంబడిన పిటిషనర్లు నెల్లూరు సంతపేట కాపురస్థుల తరఫున రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దావాను జరుపుటకు పై పెంబరు పిటిషను దాఖలు చేసియున్నారు. అభ్యంతరాలు వున్నవారు తేది 23-4-82 పగలు 10 గంలకు పైకోర్టువారి యెదుట హాజరయి తెలుపుకోవలసింది.

—కె. వి. సుబ్బారావు
పిటిషనరు అడ్వకేటు

సభలు

(3 వ పేజీ కాలమ్)

పోట్లాటపోయినిగ్గి, ప్రజల్ని మరిచిపోయారన్నారు. నాయకత్వాన్ని [illegible] లేనప్పుడు, ఇక విద్యార్థులను క్రమశిక్షణాయుతంగా వుండమని చెప్పడానికి సిగ్గు వేస్తుందన్నారు. పోలీసు వ్యవస్థనుగూర్చి చెబుతూ, ఈ దేశంలో పోలీసుకు అధికారం లేదన్నారు. పోలీసులు ప్రభుత్వానికి కాని, అధికారపార్టీకి విధేయులై వుండాల్సిన అవసరంలేదని, కాని ఈ దేశంలో పోలీసులు రెండవ టీకీ వాదిగివుండాల్సి వస్తుందని అన్నారు. పోలీస్ వ్యవస్థ దాగుపడాలంటే, ఐ. జి. పి.కి హైకోర్టు న్యాయమూర్తి మాదిరి స్వేచ్ఛయివ్వాలని పోలీసులు సాంఘికసంక్షేమ కార్యకర్తలు మాదిరి పనిచేయాలని అన్నారు.

విధర్స డాక్టర్ సి. పి. శాస్త్రి 'ఏకాపేటిక' ఒక స్వతంత్ర విద్యావేదికగా వ్యవహరించగలదని చెప్పారు.

'నేనెరిగిన కృష్ణశాస్త్రి'

'సాహితీ మిత్రమండలి' అనే కొత్త సంస్థ- 'సరి' కావ్యకర్త 'మోహన' తదితర సాహితీ మిత్రులు నెలకొల్పారు- మార్చి 30 తేది తొలిసారిగా రీడింగ్ రూములో విన్నసభ జరిపింది. దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి ప్రియశిష్యుడు శ్రీ కురుమెద్ద వెంకటరావుగారు కృష్ణశాస్త్రిగారితో తన యాభయ్యేళ్ళ స్నేహ బాంధవ్యాన్ని గూర్చి అనర్గళంగా చెప్పారు, అంతకంటే ఆయన కృష్ణశాస్త్రిగారి గీతాలను మృదు మధుర మనోజ్ఞంగా పాడి వినిపించారు. కృష్ణశాస్త్రిగారి వెంటవుండటం ఆయన ఆశువుగా గీతాలు చెప్తుంటే రాసుకొంటుండేవారట వెంకటరావుగారు. 'కృష్ణపక్షం' మంతా ఆయన నాలుక చివర్ల అడుతున్నట్లేవుంది.

సభను వీవ్ ఎగ్జిక్యూటివాఫీసరు శ్రీ అడిదం పాపారావు అధ్యక్షించి, కృష్ణశాస్త్రి కవిత్వాన్నిగూర్చి చక్కగా ప్రసంగించారు. పాపారావు మంచికవి, సాహితీపిపాసేకాక, మంచి అవగాహనకూడావున్నవారు. డ్రైబల్ వెల్ఫేరాఫీసరు శ్రీ శివప్రసాదలింగం, జిల్లా ట్రెజరీ ఆఫీసరు శ్రీ పి.కాళీ. కొండలరావుకూడా సభలో పాల్గొన్నారు, ఇంతమంది జిల్లా అధికారులు సాహిత్యసభలో పాల్గొనడం విశేషమే.

శ్రీ వెంకటరావును డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు సన్మానించారు. స్వాగతవందనాదులు మోహన.

సాహితీ మిత్రమండలి ఒక ఆధునిక సాహితీ వేదికగా రూపొందితే మంచిది. అటువంటి సంస్థ ఏదీ ఉత్సాహంగా పనిచేయని కొరత తీర్చుతుంది. ప్రారంభోత్సవాది కొన్ని తతంగాలకు పోకుండా, లాలుతనే ముఖ్యమైన సభ ఏర్పాటు చేయడం బాగుంది.

భగత్సింగ్ వర్ధంతి

డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ 28 తేది కె. ఎ. సి. జూనియర్ కాలేజీలో భగత్సింగ్ వర్ధంతి జరిపింది. జిల్లా కార్యదర్శి శ్రీ జి. వి. రమణారెడ్డి అధ్యక్షించిన ఈసభలో శ్రీ శివశంకర్, శ్రీ కె.రవి, శ్రీ సుధాకరరావు శ్రీ మోహనరావు తదితరులు మాట్లాడారు.

బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడి అసువులర్పించిన అమర వీరుల చరిత్రను పాఠ్యాంశాలలో చరిత్రలో కన్పించకుండా చేస్తున్నారని; భగత్సింగ్ ఏ ఆశయాలకోసం పోరాడాడో అది ఈ నాటికీ నెరవేరలేదని; ఆ నాడు బ్రిటిష్సామ్రాజ్యంతో ఎదిరించేపోరాడి [illegible]

అనేకరకాల సామ్రాజ్యవాదులు దోపిడీ చేస్తున్నారని; ఈ సామ్రాజ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుటేమనమే భగత్సింగ్ ఆశయాలకు పరిపూర్తి కల్పించడమని వక్తలన్నారు.

దీనికి ముందు టౌనులో ముస్లిం సమాజాలకూడా భగత్సింగ్ జయంతి జరిపి, అదే విషయాలుచెప్పారు. అందరికీ ఒకే భావమైనప్పుడు, ఇటువంటి విష యాల్లో అయినా, అందరూ కలిసి పని చేయవచ్చుకదా!

ఏలినవారి ఉగాది వేడుకలు

ఈ సెక్యులర్స్టేట్లో ప్రభుత్వం తెలుగువారి సంవత్సరాదిని మర్యాదచేయడం జరిపారి; ఇంగ్లిష్ సంవత్సరాదిని, మహమ్మదీయుల రంజాన్నుకూడా చేయడం జరపడు-అని ప్రశ్నించేవారికి ఏలినవారుచెప్పేజవాబేమిటోతెలియదుగాని, ప్రతిసంవత్సరం సర్కారువారు మొక్కుబడిగానే వండుగల జాబితాలో ఉగాదికూడా ఉంది. పైగా అరోజున పంచాంగశ్రవణం వగైరా కార్యక్రమాలతోపాటు, కవిసమ్మేళనంకూడా జరిపి, కవులకు బూసిసులు కొన్నే సంప్రదాయంకూడా పాటిస్తున్నారు.

దుందుభి ఉగాదివేడుకలు టౌన్హాల్లో పరామాయాలుగాజరిగాయి.డి.పి.ఆర్.ఓ. శ్రీ చంద్రశేఖరయ్య స్వాగతం, కలెక్టర్ శ్రీ హెచ్.కె. బాబు ఉగాది శుభాకాంక్షలు వగైరా లాంఛనాల తర్వాత, దాదాపు డజన్మందికవులు ఉగాది పద్యాలువదిని సన్మానాలందుకొన్నారు. కావలి తెలుగు లెక్చరర్డాక్టర్ జె.వి.సుబ్బారాయుడు అధ్యక్షంలో కవిసమ్మేళనం పసందుగానే జరిగింది. తర్వాత విజయవాడ న్యాయవాది నేరెళ్ల లక్ష్మణరావు మిత్రి, 'మిణుగురు పురుగులు' నాటిక వగైరా కళగూరగంప కార్యక్రమాలు కాలక్షేపం బరాబరి లయ్యాయి!

సిఫ్కా సన్మానాలు

నాటకపోటీలు, సన్మాన సత్కారాది కార్యక్రమాలతో కాలక్షేపంకల్పించే సంస్థలలో ఒక్కటైన 'సిఫ్కా' మొన్న 9 తేది నుండి 11 దాకా టౌనుహాల్లో నాటికల ఏకపాత్రాభినయల పోటీలు జరిపింది. విశేషమేమిటంటే, సందడిలో సమారాధన అన్నట్లు, ఈ పోటీలలో సన్మానాలుకూడా జరపడం. తొలిరోజు ఆంధ్ర నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు శ్రీ సుంకర కనకరావును, మా పాత్రికేయ మిత్రుడు, 'నిత్యసూత్ని వార్తాపత్రిక' అయిన 'ఆంధ్రజ్యోతి' విలేఖరి శ్రీ జి. వి. రమణయ్యను పనిలో సన్మానించారు. వార్తాసేకరణలో రమణయ్య పట్టుదల, ప్రతిభావిశేషాలను గుర్తిస్తూ సన్మానపత్రం చదివారు, రమణయ్యను స్వర్ణీయ కాసా సుబ్బారావుగారు కుర్చీ రంగంలోకి తీసుకొచ్చారని; నార్ల వెంకటేశ్వరరావు ప్రోత్సహించారని, అంటూ నీతిజాతికి మునిపిపెనంలేదు, సిగగానికి పదునుపెంపాడు" అన్నారు. అమాటనిజం. రమణయ్య విజ్ఞోభ్యాసి.

సిఫ్కా గౌరవాధ్యక్షుడు శ్రీ సి. వి. కృష్ణయ్య సభకు అధ్యక్షించారు; కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు 'సిఫ్కా' కు మూడు వేలు విరాళం ప్రకటించారు. శాసనసభ్యుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు, శ్రీ ముకుందం తదితరులు మాట్లాడారు. కాలువ సిఫ్కా కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్బారావు స్వాగతించారు; చివర్లో శ్రీ వైద్యుల శ్రీనివాసరావు వందనాలు చెల్లించారు.

చివరిరోజున జిల్లా పౌరసంబంధాలకారి శ్రీ ఎం. చంద్రశేఖరయ్యకు సన్మానం. శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి అధ్యక్షించారు; శ్రీ ఆర్. ఎల్. రెడ్డి, తదితరులు ప్రసంగించారు.

జయప్రద పెళ్లి

(9 వ పేజీ కాలమ్)

కాన్ని సాగించవలసిందిగా కోరాను. కాని ఆమె ఒప్పుకోలేదు. కాబట్టి ఈ విషయంలో కోర్టుకార జోక్యాన్ని అర్థిస్తున్నాను. హిందూమత ధర్మప్రకారం జయప్రదతో సంసారజీవితం సాగించే హక్కు నాకుంది. కాబట్టి జయప్రదతో దాంపత్యజీవితాన్ని గడిపేట్లుగా కోర్టువారు ఉత్తర్వులని కోరుతున్నాను".

ఈ కేసు తెనాలిలోని సబార్డినేట్ జడ్జి ఎల్. అప్పారావు సమక్షంలో విచారణకు వచ్చింది. జయప్రద తరఫున ఈ కేసు విషయమై ఎవరూ కోర్టుకు హాజరుకాలేదు. లాయరుద్వారాకూడా ఎదురుచెప్పలేదు, కాబట్టి జడ్జి ఎక్స్పార్టీ డిక్రీయిస్తూ యీ విధంగా తీర్పులో ఉదహరించారు.

"హిందూమత ధర్మప్రకారం దాంపత్యజీవనం సాగించే అవకాశాన్ని యివ్వవలసిందిగా రామకృష్ణగౌడ్ కోరారు. ఆయన కోర్కె ప్రకారం జయప్రద ఆయనతో సంసారజీవితాన్ని సాగించవలసిందిగా తీర్పుయిస్తున్నాను. ఈ కేసు విషయమై ఖర్చులనుకూడా జయప్రద రామకృష్ణకు చెల్లించాలి".

తెనాలి సబార్డినేట్ జడ్జి యిచ్చిన తీర్పును అమలుపరచవలసిందిగా, రామకృష్ణ మద్రాసులోని సిటీ సివిల్కోర్టులో పిటీషను దాఖలుచేశారు. ఈ కేసు త్వరలోనే విచారణకు వస్తుంది.

ఇదిలా ఉండగా, ఏప్రిల్ మొమ్మిదో తేదీన ప్రసాద్ స్టూడియోలో ఒక కన్నడ చిత్రం షూటింగ్లో జయప్రద పాల్గొంటుండగా, రామకృష్ణ ఆ స్టూడియోకి వెళ్ళి తనభార్య జయప్రదను తనకు అప్పగించవలసిందిగా కోరారు. ఆ చిత్రనిర్మాతలు పోలీసులకు ఫోన్చేయగా, వారు వచ్చి రామకృష్ణను స్టేషన్కుతీసుకువెళ్ళారు.

ఈ కేసు విషయంగురించి జయప్రదను ప్రశ్నించగా, తనదగ్గర డబ్బుగుంజటానికి అతను యిలా చేస్తున్నాడని అన్నది. "నా అభిమానిగా నన్ను ఒకటి రెండు సార్లు చూసిఉండవచ్చు. తెనాలి కోర్టులో కేసు విషయమే నాకు తెలియదు. తెలిసివుంటే నేను లాయర్ను పెట్టి వాదించి ఉండేదాన్ని. నాకుతెలియకుండా జరిగింది అది. ఇప్పుడు నేను రామకృష్ణపై కేసు వేస్తున్నాను" అన్నది జయప్రద.

సినిమా

(9 వ పేజీ కాలమ్)

కలకత్తాలోగ్రాండ్లో బహుమతి వచ్చింది.

కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన 'సప్తపది' తెలుగుచిత్రానికి జాతీయ సమైక్యత కోసం కృషిచేసినందుకు నర్గీస్దత్ అవార్డు యివ్వబడింది.

శ్యాంబెనెగల్ దర్శకత్వం వహించిన 'ఆరోహణ్' లో నటించిన ఓంపూరి ఉత్తమ నటుడిగా ఎన్నికైనారు. ఈ చిత్రానికి ఉత్తమ ఎడిటింగ్ అవార్డుకూడా వచ్చింది.

తెలుగులో ఉత్తమప్రాంతీయచిత్రంగా దాసరిరాజా దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' ఎన్నికైంది. ఈచిత్రానికి ఎడిద నాగేశ్వరరావు నిర్మాత.

'ఏక్ దూజేకేలియే' హిందీ చిత్రంలో పాటలుపాడిన ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఉత్తమ గాయకుడుగా ఎన్నికైనారు.



9 వతేది టౌనుహాల్లో జరిగిన సిప్తా సన్మానాలు- సిప్తా అధ్యక్షుడు మెంటల్‌సింగ్, శాసనసభ్యుడు కె. వి. సుబ్బారెడ్డి, పూల మాలల మధ్య చిరునవ్వులొలకబోస్తున్న 'ఆంధ్రజ్యోతి' విలేఖరి మా జి. వి. రమణయ్య, సిప్తా కార్యదర్శి ఎస్. సుబ్బారావు, కలెక్టర్ హెచ్.కె. బాబు, ఆం.ప్ర. నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు సుంకర కనకారావు, సిప్తా గౌరవాధ్యక్షుడు సి.వి.కృష్ణయ్య

144 సెక్షన్

(5 వ పేజీ తరువాయి)

రామచంద్రరావు అనే గండిపాలెం జి.ప. స్కూలు ఉపాధ్యాయుణ్ణి తోడుతీసుకెళ్లారట. కలెక్టరుగదిలో రామచంద్రరావుకు కలెక్టరుకు ఘర్షణ జరిగింది. కలెక్టర్ బెదిరించాడట; అందుకు రామచంద్రరావు అంతకంటే పెడసరంగా మాటకుమాటగా జవాబిచ్చాడట. కలెక్టరు పోలీసును రప్పించుకొని వారిని అక్కడనుండి పంపివేశారట.

ఆఘర్షణ అంతటితో సద్దుమణగలేదు. వెంటనే రామచంద్రరావును ఉద్యోగం నుంచి తొలగించారట. తర్వాత రామచంద్రరావు కలెక్టర్ను విమర్శిస్తూ ఒక కరపత్రం వేశాడు; టౌనులోని ఉపాధ్యాయ సంఘాలు వగైరాలతో సభలు పెట్టాడు; ఆందోళనకుపక్రమించాడు. దానిమీద ఇటీవల అతన్ని అరెస్టు చేశారటకూడా.

ఇదీ జరిగింది. ఇందులో కలెక్టరు చర్యలను ఖండించడానికిగాను 13 వతేది సాయంత్రం టౌనుహాల్లో సభ ఏర్పాటైంది. దాన్ని జరగనివ్వకుండాచేయడానికి కాబోలు 144 సెక్షన్ విధించారు. నక్సలైట్ నాయకుడు సీతారామయ్య విడుదలను కోరుతూ జరిగిన "టార్చిలైట్" వుత్సవంవంటిది జరుగుతుందనే సందేహంతో ముందు జాగ్రత్తచర్యగా144సెక్షన్‌విధించామనేది అధికారవాదన. కాని ఆ టార్చిలైట్ వుత్సవం ఎటువంటి శాంతిభద్రతల సమస్యను సృష్టించలేదుగదా!

ఈ సంఘటనలో మేము ఇరుపక్షాలపై ఎవరినీ సమర్థించలేకున్నాము. ఉద్యోగం కోసం వచ్చిన హరిజనులను కలెక్టరు దురుసుగా మాట్లాడడం సమంజసంకాదు. అలాగే రామచంద్రరావు తనకు ఏసంబంధమూలేని విషయంలో జోక్యంచేసుకొని కలెక్టరువద్దకు వెళ్ళడం, పైగా తాను ఒక ప్రభుత్వోద్యోగిననికూడా లేకుండా జిల్లా కలెక్టరుతో వాగ్వివాదానికి దిగడం, ధిక్కారంగా మాట్లాడడం అనుచితం. ఐనా అదిఅంతటితో పోయుంటే బాగుండేది. అది రామచంద్రరావు వుద్యోగం బర్తరఫ్‌కు, కడకు అతని అరెస్టుకు దారితీసింది.

రామచంద్రరావు మార్క్సిస్టు. ఉపాధ్యాయుడుగా అతడు రాజకీయాల్లో మునిగితేలుతుంటే అతనిమీద వేరుగా చర్యతీసుకోవచ్చు; కాని ఇప్పుడు ఈ సందర్భంలో చర్యతీసుకోవడం విమర్శలకు అస్కారం కల్గించుకోవడంకాదా?

సరే, అదంతా అటుంచుదాం, కలెక్టరు చర్యలు నచ్చకపోతే విమర్శించకూడదా? విమర్శించేహక్కు పౌరులకు లేదా? ప్రధానమంత్రినే విమర్శిస్తున్నాము; అంతకంటే ఎక్కువ అధికారాలు వున్నవారినైనా విమర్శించగలుగుతున్నాము. కాని ఒక కలెక్టర్ను విమర్శించడానికి సభ ఏర్పాటుచేస్తే, 144 సెక్షన్ విధించడమా? 144 సెక్షన్ విధించే అధికారం కలెక్టరుకుంటే వుండవచ్చుగాక! ఐతే దాన్ని తనమీద విమర్శలకు రక్షణకవచంగా వుపయోగించుకోవడం ఏమి న్యాయం? కలెక్టర్ను విమర్శించినంత మాత్రాన టౌనులో శాంతిభద్రతలు కరవవుతాయా?

మంత్రి స్టే

(6 వ పేజీ తరువాయి)

పడింది.

నెల్లపల్లి ఓవర్‌బ్రిడ్జి అప్రోచ్ రోడ్డుకు రోడ్లు భవనాలశాఖవారు 1972 లో 7 లక్షలా 81 వేలకు ఎస్టిమేట్ తయారు చేశారట. ఎస్టిమేటయితే తయారైందిగాని ఎందువల్లనో అది కాగితాలమీదనే నిల్చిపోయింది; పని ప్రారంభంకూడా కాలేదు.

తర్వాత 1979 లో ఆ ఎస్టిమేట్‌ను రివైజ్ చేశారట. అది 39 లక్షలా 39 వేలకు పెరిగింది. టెండర్లుపిల్చారు; 24 లక్షలా 87 వేలకు ఒక కంట్రాక్టరుకు పని అప్పగించారు. అంటే ఏడేళ్ళలోమూడింతలుపెరిగిందన్నమాట.ఐతే ఆ కాంట్రాక్టరు సకాలంలో పని ప్రారంభించలేదట. అందువల్ల ఉద్దండపిండం అయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. యుగంధరరెడ్డి ఆ కాంట్రాక్టును రద్దుచేసి కాంట్రాక్టరు డిపాజిట్‌చేసిన లక్షరూపాయలను ఫర్ఫీట్‌చేస్తూ ఉత్తర్వులిచ్చారు.

దానిమీద ఆ కాంట్రాక్టరు అప్పటి రోడ్లు భవనాలమంత్రి శ్రీ రోశయ్యను పట్టుకొని, ఇ. ఇ. ఉత్తర్వులమీద స్టే తెచ్చుకున్నాడు.

మళ్ళీ పన్నెండుగునెలల తర్వాత టిపి కొండయ్యచౌదరిగారు రోడ్లు భవనాల మంత్రిగా ఈ స్టేనురద్దుచేశారు. అప్పుడు ఎస్టిమేట్ 47 లక్షలా 9 వేలకు పెరిగింది; 44 లక్షలా 69 వేలకు మరొకరికి కంట్రాక్టిచ్చారట. అంటే మంత్రిగారి స్టే పుణ్యమా అని, కాంట్రాక్టు 20లక్షలు పెరిగిందన్నమాట!

1972 లో 8 లక్షలున్న ఎస్టిమేట్ యిప్పుడు 45 లక్షలకు పెరిగిందంటే, అందుకు బాధ్యత ఎవరిది? 1972 లోనే ఆపని ప్రారంభించి, పూర్తిచేయించి వుంటే, దాదాపు 35 లక్షలు మిగిలి పోయివుండేవి. పోనీ అది 1979 లో జరిగివున్నా, 20 లక్షలు మిగిలివుండేవి. ఒక కంట్రాక్టర్ను రక్షించడానికిగాను మంత్రిగారు స్టే యిచ్చి, ప్రభుత్వానికి 20 లక్షలు నష్టంకల్గించారు. ఇదీ మన మంత్రివరేణ్యులు దేశానికి చేస్తున్న సేవ. ప్రజలకు చేస్తున్న మేలు! ఇంతకంటే దారుణం, అధికార దుర్వినియోగం, అవినీతి మరొకటుందా చెప్పండి? ఐనా అడిగేవారుచేరు. పైగా పైకి ఏమీకనిపించని దుర్వినియోగం యిది. మంత్రిగారు స్టే యిచ్చారని అనుకుంటామేగాని, అందువల్ల కాంట్రాక్టు ఎంతపెరిగింది, ప్రజాధనం ఎంత నష్టమైపోతూంది ఎవరూ ఆలోచించరు.

ఇదండీ మనప్రజానాయకులు అలుపూ ఆయాసం అనుకోకుండా చేస్తున్న ప్రజాసేవ!

మల్లెపందిరి

(9 వ పేజీ తరువాయి)

చిత్రమంతా హాస్యపు జల్లులే. ప్రతి సన్నివేశాన్ని హాస్యరసాత్మకంచేయడంలో దర్శకుడు సఫలీకృతుడైనాడు. హాస్యమంటే సాధారణంగా తెలుగుచిత్రాలలో కనిపించే ఐపూనరీకాదు. ప్రేక్షకులకు నోటారా నవ్వుకొనే అవకాశం కల్పించగల హాస్యం చిత్రంలో చాలాచోట్లవుంది!

వెంకట్రావ్ ఈ కథలో హాస్యపాత్రధారి. అతని అమాయకత్వంతోనే కథంతా నడుస్తుంది కాబట్టి, హాస్యరసపోషణకు ప్రత్యేక హాస్యపాత్ర అవసరం తప్పిపోయింది. అయితే వెంకట్రావును ఒక్కొక్కచోట మరీ చవటనుచేశారేమోననిపిస్తుంది- కొద్దిగా అతిమాత్రపడడంవల్ల.

మధ్యతరగతి జీవితాలను దర్శకుడు బాగా అధ్యయనం చేసినట్లున్నారు. అందువల్లనే వెంకట్రావును, అతని నడుగు పొడుగును చక్కగా, సహజంగా చిత్రీకరించగల్గాడు. విభిన్న మనస్తత్వాలుగల పాత్రలను ప్రేక్షకులు అలరించగల్గాడు.

మూడే మూడు పాటలు- మూడూ వినసొంపుగా వున్నాయి. పాటలూ ఫర్వా లేదు. ఒకటి రెండు సన్నివేశాలు అతిగా పోవడంవల్ల వెగటనిపించినా, మొత్తంమీద ఈ జల్లుల్లోనూ చక్కదిక పాస్ మార్కులే!

టైటిల్స్ వెరైటీగా వున్నాయి.

నటులు కొత్తవారు. వెంకట్రావుగా ఇక్షరాల అనే కొత్తనటుడు రూపం లోపించినా నటన బాగుంది. వెంకట్రావు అర్ధాంగి శ్యామలగా జ్యోతిలక్ష్మిగా నటించింది. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, వేటూరి సుందరరామమూర్తి రెండు చిన్నపాత్రలలోనటించారు-బాగున్నారు.

ప్రశ్నలు

(9 వ పేజీ తరువాయి)

• (ii) కేరాఫ్ మోతన్‌ప్రసాద్, కృష్ణారావు నాయుడువీధి, టి. నగర్, మద్రాసు

ఎ. వెంకటరత్నం కట్టక్రిందిపల్లె

'విప్లవశంఖం' విడుదలైతే ప్రభుత్వానికి ఇబ్బా? దానికి సెన్సార్ సర్టిఫికేట్ ఎందుకివ్వలేదు?

• ఆ చిత్రంవల్ల ఎవరికీ ఏ విధమైన ఇబ్బా వుండదు. సెన్సారువారు సర్టిఫికెట్ యిచ్చేందుకు కొన్ని నియమనిబంధన లున్నాయి. వాటిని అనుసరించే యిస్తారు.

ఇల్లు బాడుగకు

ప్రస్తుతము బృందావనంలో సిండికేట్ బ్యాంకు వున్న ఇల్లు (సుమారు 2600 చ. అ.) క్రింది భాగము బ్యాంకులకు (స్ట్రాంగ్ రూమ్ వసతి కలదు) ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును.

– వివరములకు –

మెట్రో పాలిస్ న్యూస్ హౌస్

ట్రంకురోడ్డు – నెల్లూరు.

పుత్తూరు కట్టు

మనుష్యులకు గాని, పశువులకు గాని ఎముకలు విరిగిన, బెణికిన, తొలగిన ఉచితముగా పుత్తూరు కట్టు కట్టబడును. మనిషి రాలేనిపక్షమున నాకు తెలిపిన నేను వ్యయముగావచ్చి కట్టు కట్టెదను.

బొద్దు పెంచలయ్య

జబజబ నెల్లూరు.

ప్రకటన

ఇందువలన యావన్మందికి తెలియజేయడమేమనగా కోవూరు తాలూకా వావిళ్ళ వాస్తవ్యుడు పెనుబోలు చంద్రారెడ్డిగారివద్ద 4-11-81 తేదిన 5 ఎకరములు మాగాణి భూమి రూ. 10000/- అడ్వాన్సుతో మిగిలిన మొత్తం వడ్డీతోటి మార్చి 82 ఆఖరుకు చెల్లించునట్లు ఒప్పందం కుదుర్చుకొని భూమిని స్వాధీనపరచుకొని పంట పండించుకొన్నాను. మిగతాధనము నావద్ద సిద్ధముగానున్నది. ఎవరికైనా బాకీలు గానీ, ఇతరత్రాగానీ సదరు పెనుబోలు చంద్రారెడ్డిగారు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా తెల్పుకోవలెను. లేనియెడల సదరు బాకీలకు నాకు ఎలాంటి సంబంధం లేదు.

–యేటూరు రమణారెడ్డి వురఫ్ పేరారెడ్డి

విడవలూరు పోస్టు

నెల్లూరు జిల్లా-524318

ఇల్లు అద్దెకు ఇవ్వబడును

శ్రీనివాస అగ్రహారం విజయమహల్‌కు దగ్గరలో అన్నివసతులతో యిల్లు అద్దెకు యివ్వబడును.

వివరములకు

ఆర్. కృష్ణమూర్తి

ఏజెంటు, ఈనాడు

బృందావనం

నెల్లూరు-1.



నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
I. A. 229/82

O. S. 1171/79

పంజాబ్ నేషనల్ బ్యాంకు నెల్లూరు
–వాది/పిటిషనరు

Vs.


1. శివశంకర స్టైయిన్‌లెస్ స్టీలు ఇండస్ట్రీస్, మేనేజింగ్‌పార్టనర్ శ్రీ పాదర్తి శ్రీకృష్ణయ్య 2. నిదుమునవి రమణారెడ్డి
–ప్రతివాదులు/ రెస్పాండెంట్లు

—వేలం నోటీసు—

పై నెంబరున కోర్టువారి వుత్తర్వు మేరకు మొదటి ప్రతివాది కాబూకు స్టైయిన్‌లెస్ స్టీలు మెషినరీ యూనిట్లు కమీషనరువారిచేత నెల్లూరు టవున్, కొండాయపాలెంలో విజయ అల్యూమినియం మెటల్ వర్క్స్ వారి ఆవరణలో 25-4-82 తేది ఉ॥ 10 గం॥ నుండి బహిరంగముగ వేలము వేయబడును. వేలంలో పై యూనిట్లను కొనదలచిన వారు కోర్టు కమీషనరు వారిని ఈ క్రింది అడ్రసులో ఉదయం 8 గం॥ నుండి 10 గం॥ వరకు సా॥ 6 గం॥ నుండి 8 గం॥ లోపల సంప్రదించవచ్చును.

Phone : 5632

మద్దిన వెంకటకృష్ణయ్య
ఎం.ఏ.,ఎల్.ఎల్.బి. అడ్వొకేటు
23/1187, వస్త్రఖానాపేట
నెల్లూరు-3.



కొనండి

7 సంవత్సరాలు గ్యారంటీతో

అథరైజ్డ్ డీలర్లు

రామకృష్ణా ఎలక్ట్రానిక్స్

ట్రంకురోడ్ - నెల్లూరు.

ఫోన్ : 3919

విషం...!

... అది వా ద్దన్న చిలేవిడి ...ంది.

...గపట్నం శ్రీ దుర్మరణం

...ందుకూరు పేటతాలూకా గంగపట్నం, ...హాగానికి చెందిన వియ్యాల చెంచ... నే పాతికేళ్ళ యొవతి 9 తేది ... చ నిపోయింది. ...శ్య రాముమహాగాని ...వు ...క్ష రుల ... దట: మనువుకు కింద ...క్ష క్రింద మగ్గుమగ్గ ...క్కుడే చనిపోయింది

...రార్షన్యం

...మంలో వెల్లో యు... ...ది తెనమ్మా కాటియు ...ంచేస్తుంటే. పిన్నంరెడ్డి రా... ...గంగా తోక్కు ...వేగాదట. అది ...గుమాస్తా ... రాక్య మూవ వెయ్యికూ... ...ప్పు పాపం. దగ్గర ...తలదాచుకున్నారట. ...గించేవారండి!

...గమూడి దావు-...

... అని అనుమానం!

... తాలూకా గొలగమూడి ...న పెద్దకృష్ణయ్య(40) అనే దొమ్మ... ...1 తేది ... అకస్మాత్తుగ...

...క్ష్మమూగాదట. అది సహజమైన చావని వారి కుటుంబీకులు ...శాన్ని ...వసం వేగాదు. కాని ఎవరో అన్నమాటలతో అది హత్యలని అనుమానపడి అతనిఅన్న ఫిర్యాదు వేగాదట. దానిమీదట 8 తేది నెల్లూరు తాసిల్దారు శ్రీ సత్యనారాయణ సమక్షంలో శ వం బ యట కు తీసి ...పేగులలోని పదార్థాలు రసాయనిక పరీక్షకు పంపారట. ఆ నివేదికనుబట్టి అది హత్యా, మామూలుచావాఅనేది నిర్ధారణ అవుతుంది.

ఈ పెద్దకృష్ణయ్యకు ఒక ఎరుకుల ...లస్త్రీలతో సంబంధమట. ఆమె భర్త ...తన్ని తీసుకిపోయి మస్తుగా కల్లుత్రాగించడమే కాకుండా. ఇంటికికూడా కొంత ...చ్చిపంపారట. తేరుకునవచ్చిందికదా అని పెద్దకృష్ణయ్య ఆ తీర్థాన్నికూడా పూర్తిగా ...వించాడట: ఆ రాత్రంతా. అంటే 30 తేది రాత్రంతా వాంతులట. 1 తేది ఉదయం పెద్దకృష్ణయ్య మంచినీళ్ళు అడిగి త్రాగాడట. వెంటనే కూలిపడిపోయి కన్ను మూశాడట. ఎరుకల స్త్రీభర్త ఆకల్లులోవిషం ఏదో కలిపి వుంటాడని, దానివల్లనే పెద్దకృష్ణయ్య చనిపోయాడని అనుమానమట. ...నగరి!

పల్లెల్లో కల్లుమహత్యం జోరుగావుంది. పల్లెవారు కొట్లాటలలో మునిగిపోయి వుంది. ప్రభుత్వమే స్వేచ్ఛగా త్రాగమని పర్మిషన్ ఇచ్చింది. ఇక అడిగేదెవరు? ఖండించేదెవరు?

ముదిప త్రిపాఠం [ఆపోదిదో!

... ...రాల నాయుడు ... చెంచురెడ్డి అనే చిన్నరైతుకుంది ...5 సెంట్లభూమిని ప్రభుత్వం 1930లో స్వాధీనంచేసుకొని, గిరిజనులకు యిళ్ళ స్థ లా ల కు పట్టాలిచ్చిందట. వేమకవగ వేసుకొని, నాలుగువాసులు కళ్ళజొస్తుండిన ఆ రైతుకు అది గొడ్డలిపెట్టయింది. వాని పొలం తీసుకుంటేతీసుకున్నారు! పరిహారమైనా చెల్లిస్తారా అంటే, ఇప్పటికి 783 రూపాయలు మాత్రం యిచ్చారట; మిగతా మొత్తం వాయిదాలలో చెల్లిస్తామన్నారట!

ఇదేమన్యాయమండీ అని ఆ ...గితే, 'నీకేమయ్యా పెద్దరైతువి' అంటారటఅధికారులు. ఆ ఊళ్ళో ఇదేపేరుతో ఇంకొక పెద్దరైతున్నాడు. ఈ పేదరైతును ఆ పెద్దరైతనుకున్నారు సర్కారునౌకరులు! ఎంత హాస్యాస్పదంగావుందో చూడండి!

గిరిజనుల ఇళ్ళస్థలాలకు రైతులవద్ద తీసుకున్న పొలాలకు వెంటనే పరిహారం చెల్లించడం పెద్దపనా ఈప్రభుత్వానికి?

వివుపూరు దౌర్జన్యం

ఆత్మకూరు తాలూకావిరువూరులో 22 తేది మేకలసుబ్బరామయ్య పాతకక్షలతో గుంజి రవిదేవయ్య భార్యను కొట్టారట. ఆమె పోలీసు రిపోర్టు యి చ్చిం ద ట. అందుకుమళ్ళీసుబ్బరామయ్య పదిమందిని వెంటవేసుకొని గడ్డపారలు, క త్తు ల తో రవిదేవయ్య యింటిమీదికిపోయి అతన్ని, అతని తండ్రిని, భార్యను చితకగొట్టారట; తరిమితరిమి కొట్టారట. ర వి దే వ య్య తండ్రికి ఎ ము క విరగడంతో నెల్లూరు హాస్పిటల్‌లో చేర్పించారట.

పట్టపగిపేదిలో ఇంతదౌర్జన్యం జరిగినా సబ్‌ఇన్స్‌పెక్టరు ఏ చర్యాతీసుకోలేదట. రవిదేవయ్య పేదవాడట; పద్మసాలినాడట. పేదవారికి రక్షణ యివ్వడానికికాదు మన పోలీసుస్టేషన్లుండేది!

పొగాకుబోర్డులో నెల్లూరు రైతు



వింజమూరు తాలూకా కమ్మవారిపాలెం పొగాకురైతు శ్రీ వేమూరి బాబూరావును కేంద్ర ప్రభుత్వం పొగాకు బోర్డులో ఉత్పత్తిదారుల తరఫున సభ్యుడుగా నియమించింది. ఆయన పదవిలో మూడేళ్ళుంటారు.

పొగాకు రైతుకు ఇది గొప్పగౌరవం. సాధారణంగా పెద్దపెద్ద రైతులకుకాని ఈ సభ్యత్వావకాశం రాదు. బాబూరావు కూడా పెద్దరైతే. అయితే వయస్సులో చిన్నవాడు 32 ఏళ్ళు. అంత చిన్నవయస్సులో బోర్డు సభ్యత్వంరావడం అరుదు. పైగా మనజిల్లాకు ఈసభ్యత్వం రావడం ఇదే మొదటిసారి.

బాబూరావు పొగాకురైతుల కష్టసుఖాలు తెలిసినవాడు; ...పరిస్థితులు బాగుపర్చాలనే పట్టుదల ఉత్సాహం వున్నవాడు.

రాపూరు ఇన్‌కంటాక్స్ దాడి

ఇన్‌కంటాక్స్ దాడులు పట్టణాలలోనే వింటుంటాము; కాని రాపూరు వంటి గ్రామాలమీదకూడావారికళ్ళుపడ్డాయని యిప్పుడు. మొన్న 31 తేది భూపాలం సుబ్బయ్య అనే వ్యాపారి ఇంటిమీద దాడిచేసి, ఊళ్ళో కొంత సంచలనం కల్గించారు. ఏమిదొరికిందో, ఎంతదొరికిందో తెలియదు.

...తే రామానుజాయనమః

... ఆహ్వానము

అర్యా,

... రంగనాయకుల ...లో ...సియుండు శ్రీ తల్పగిరి రంగ... ...శ్రీ ...రామానుజ (ఉడయవర్ల) జయంతి ... ...రకు యీ దిగువ కార్య... ...ర్పేసి ఆనందానుభూతిని ...

28-4-82 (...వారం) శ్రీ రామానుజ జయంతి,

ఉ. 4-30 ము. 6-30 వ. శ్రీ ఉడయవర్లకు స్వేతచత్రముల (గొడుగుల) ఉత్సవము.

ఉ. ...0 ము. 12-00 వ. శ్రీ ...స్వామివారికి శ్రీ ఉడయవర్లకు అష్టోత్తరశత (108) కలశాభిషేకము. తదుపరి ...ప్రసాద వినియోగము.

... (శ్రీ అన్నమా...) గారి గానకచేరి.

రా. 10-30 గంటలకు శ్రీ ...స్వామివారికి పుష్పపల్లకి, శ్రీ ఉడయవర్ల ...లో ప్రత్యేకపుష్పాలంకరణతో ...ముగా ఉత్సవము ప్రారంభమగును.

29-4-82 గురువారం

రా. 6-30 ము. 9-30 వ. తిరుపతి వాస్తవ్యులు చి. మాస్టర్ కె. యశ్. చక్రవర్తి. కుమారి కె. చారులతవారిచే శ్రీవారి ఆస్థానమందు వయోలిన కచేరిజరుప బడును.

30-4-82, శుక్రవారం. 1-5-82 శనివారం (రెండురోజులు)

రా. 7-00 ము. 11-30 వ. తిరుపతిరాపల్లి వాస్తవ్యులు ప్రముఖ క్లారినెట్ విద్వాంసులు శ్రీ ఎ. కె. సి. నటరాజన్‌గారిచే శ్రీవారి ఆస్థానమునందు కచ్చేరిజరుపబడును.

ఇట్లు. ఉభయదాతలు

దేవస్థాన పాలకవర్గం కార్యనిర్వహణాధికారి.

Best Opportunity for Life Pictures

India's Largest Selling T. V.

FEATURE FOR FEATURE

Weston TV

The best T V in Town
COLOUR OR
BLACK & WHITE T. Vs.
NOW AVAILABLE IN

WITH 36 - 51 - 61 CMS SCREENS
SOLID STATE WITH LATEST COLOUR I. Cs.
KEY COMPONENTS IMPORTED

DOUBLE SHUTTERS WITH LOCKER
SINGLE OR DOUBLE SPEAKERS
12 CHANNEL-LIVE VHF TUNER
BUILT IN ELECTRONIC AUTOMATIC VOLTAGE STABILIZER



LUXURY - DELUXE - ECONOMY - MINY Etc., MODELS

PLEASE STEP IN

– Authorised dealers for Nellore District –

VINAY ELECTRONICS

NEAR RTC BUS STAND – NELLORE-524 003.

PROMPT SERVICE AFTER SALES WITH QUALIFIED TECHNICIANS

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1. (A. P.) India